**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 06-05-2025 | సంపుటి : 11 | సంచిక : 104 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# వరుస సమీక్షలతో సీఎం చంద్రబాబు బిజీ బిజీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర సచివాలయంలో వివిధ పనుల నిమిత్తం సీఎం చంద్రబాబు బిజీ బిజీగా ఉ ఒడనున్నారు. ఉదయం 11:30 గంటలకు పథకాల అమలు తీరు, ఆర్టీజీఎస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష చేయనున్నారు. మధ్యాహ్నం 2:30గంటలకు పర్యాటక శాఖ అధికారులతో పలు అంశాలపై సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా పాల్గొనే అవకాశం ఉంది.ఈ మేరకు ఆయా శాఖల అధికారులతో అభివృద్ధి పనుల గురించి సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. వివిధ పనులపై అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేయనున్నారు. అలాగే.. ఈరోజు (మే5)వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు సీఎం చంద్రబాబును ప్రధానమంత్రి ఏపీ పర్యటన కోసం ఏర్పడ్డ మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు కలవనున్నారు. ప్రధాని పర్యటన విజయవంతం చేసినందుకు మంత్రి వర్గ ఉప సంఘంతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాజధానిపై మరింత వేగంగా ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే అమరావతికి సబంధించిన పనులపై వరుసగా సీఎం చంద్రబాబు సమీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేసేలా వడివడిగా చర్యలు తీసుకుంటున్నారు. ఈక్రమంలోనే మంత్రి నారాయణకు కీలక బాధ్యతలు అప్పగించారు. అమరావతి పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని, త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తిచేసి తీరుతామని మంత్రి నారాయణ తెలిపారు. ఆంధ్రజ్యోతితో మంత్రి నారాయణ మాట్లాడారు. అమరావతిని ఎకానమీ సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. అమరావతి నిర్మాణంలో ప్రజలు కట్టే ట్యాక్సుల డబ్బుల్లో ఒక్క రూపాయి కూడా ఉండదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.అమరావతి పునఃనిర్మాణ ప్రారంభ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చారని మంత్రి నారాయణ అన్నారు. అందరూ క్రమశిక్షణగా ఉన్నారని చెప్పారు. అంతమంది ప్రజలతో భారీ సభను తానెప్పుడూ చూడలేదని అన్నారు. ఈ సభను చూసి కొందరు వైసీపీ నేతలు తట్టుకోలేక తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు అమరావతిపై లేనిపోని ఆరోపణలు, విషప్రచారాలు చేస్తున్నారని మంత్రి నారాయణ విమర్శలు చేశారు.

## తర్వాత ఆలోచిద్దాం, ముందు దాడి చేయండి.. అసెంబ్లీలో పాక్ విపక్ష నేత చిందులు

ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్రదాడిపై పాక్ జాతీయ అసెంబ్లీలో వాడివేడి చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్ష నేత, పీటీఐ మద్దతుతో గెలిచిన ఎంపీ ఒమర్ అయూబ్ (ఒమర్ అయూబ్) భారత్‌పై విషం కక్కారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం దాడిపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చర్చ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు న్యూఢిల్లీకి దాసోహం అన్నట్టుగా ఉన్నాయని ఆక్షేపణ తెలిపారు. "మనం తర్వాత ఆలోచిద్దాం, ముందు దాడి చేయండి. అవసరమైతే భారత్ విమానాలు కూల్చేయండి'' అని అయూబ్ సూచించారు. షెహబాజ్ షరీఫ్ మోకరిల్లుతున్నారనీ, మోదీకి గట్టి సమాధానం ఇచ్చి తీరాలని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో పాక్ ప్రమేయం ఎంతమాత్రం లేదని ఆయూబ్ బుకాయించారు. "పహల్గాం మనకు 450 కిలోమీటర్ల దూరంలో ఉంది. దాడితో పాకిస్థాన్‌కు ఏం సంబంధం? దాడిని మనం ఖండిస్తు?న్నాం. పాకిస్థాన్ ఎన్నడూ అలాంటి చర్యలకు పాల్పడదు" అని అన్నారు. షెబజాబ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలను మరోసారి ఖండిస్తూ, పాకిస్థాన్‌ను ప్రేమించే వ్యక్తిగా తానైతే ఎన్నడూ అలాంటి ప్రసంగం చేయనని, మన (పాక్) ప్రమేయం లేనప్పుడు ఇన్వెస్టిగేషన్‌కు మనం ఎందుకు అంగీకరించాలని ప్రశ్నించారు. కాగా, ఉద్రిక్తతల వేళ అందరూ ఐక్యతా పిలుపునివ్వాలని, పారామిలటరీ రోజువారీ కార్యక్రమాలను సస్పెండ్ చేసి జాతికి ఐక్యతా సందేశం ఇవ్వాలని న్యాయ శాఖ మంత్రి అజామ్ నజీర్ తరర్ సూచించారు. యావద్దేశం ఐక్యంగా ఉండటమే తక్షణావసరమని, అందరూ ఒకే మాటపై ఉండి దేశం కోసం నిలబడాలని కోరారు.



# సింహాచలం ఘటన.. ప్రభుత్వం చేతిలో కీలక నివేదిక

అమరావతి, మే 05: సింహాచలంలో చందనోత్సవం సందర్భంగా క్యూ లైన్‌లో నిలుచున్న భక్తులపై గోడ కూలిన ఘటనకు సంబంధించి త్రీసభ్య కమిషన్.. తన ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడుకి కమిషన్ చైర్మన్, పురపాలక శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ ఈ నివేదికను అందజేశారు. తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని ఈ ప్రాథమిక నివేదికలో త్రీసభ్య కమిషన్ స్పష్టం చేసింది. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు.. బురద చేరడంతో బరువు కారణంగా ఆ గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది. గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీవ్ హోల్స్ కూడా లేవని ప్రాథమిక నివేదికలో పేర్కొంది.చందనోత్సవానికి వారం రోజుల ముందు ఈ గోడను హడావిడిగా నిర్మించినట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ప్రసాద్ స్కీమ్‌లో భాగంగా ఈ గోడ నిర్మాణానికి హడావిడిగా అనుమతులిచ్చారని తెలిపింది. అలాగే గోడ నిర్మాణానికి ఎలాంటి డిజైన్లు కానీ.. పునాదులు కానీ లేకుండా నిర్మించారని తన ప్రాథమిక నివేదికలో కమిషన్ వెల్లడించింది. గోడ పటిష్టత గురించి, భక్తుల భద్రత గురించి ఎలాంటి తనిఖీలు చేయలేదని చెప్పింది.విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్‌తో సహా పలువురు ప్రత్యక్ష సాక్షుల నుంచి దీనిపై స్టేట్‌మెంట్లు తీసుకుని వాటిని సైతం త్రీసభ్య కమిషన్ నమోదు చేసింది. ఈ దుర్ఘటనకు ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ సిబ్బంది, టూరిజం కార్పోరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ లక్ష్మణ్ రావు బాధ్యులని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. వీరందరిపై తీవ్ర చర్యలకు త్రీసభ్య కమిషన్ సిఫార్సు చేసింది. ఏప్రిల్ 21వ తేదీన నిర్మించిన గోడకు వీపింగ్ హోల్స్ లేక పోవడం ప్రమాదానికి ప్రధాన కారణమని ఈ కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది.కనీసం పునాది లేకుండా, కాంక్రీట్ వేయకుండా గోడను నిర్మించినట్టు నివేదికలో వెల్లడించింది. ఫ్లై యాష్ వినియోగించి ఈ స్థాయిలో 20 మీటర్ల గోడను నిర్మించినట్టు తెలిపింది. గోడ నిర్మాణం తరవాత సరిగా క్యూరింగ్ కూడా జరగలేదని తమ విచారణలో వెల్లడైనట్లు చెప్పింది. నిర్మితమైన గోడను దేవాదాయ, టూరిజం కార్పొరేషన్ ఇంజినీర్లు సర్టిఫై కూడా చేయలేదని తన నివేదికలో కమిషన్ పేర్కొంది. మెట్ల రూట్ మార్చడంలో నిర్దిష్టమైన అనుమతులు సైతం లేవని ఆ నివేదికలో కమిషన్ వెల్లడించింది.




## ప్రధాని మోదీతో రక్షణ శాఖ కార్యదర్శి భేటీ.. ఎందుకంటే..



న్యూఢిల్లీ, మే 05: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ.. ప్రధాని మోదీతో రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సోమవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఆదివారం ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో.. అంతకు రోజు..అంటే శనివారం నావల్ చీఫ్ స్టాఫ్ దినేష్ కే త్రిపాఠితో ప్రధాని మోదీ వరుసగా సమావేశమయ్యారు. గత వారం ప్రధానితో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది భేటీ అయ్యారు. ఇలా వరుసగా త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ భేటీ కావడం.. తాజాగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సైతం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకొంది.

## రాయలసీమ గడ్డ...నా అడ్డా

### మా జోలికి వస్తూ ఊరుకునేది లేదు
### పలు అభివృద్ధి పనులు చేపట్టిన బాలకృష్ణ



శ్రీ సత్యసాయి జిల్లా,మే5: రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరినీ ప్రభుత్వం ఆదుకునేందుకు కృషి చేస్తాం

### పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఆదివారం అకాల వర్షాలకు కల్లల్లో తడిసిపోయిన ధాన్యాన్ని సోమవారం పరిశీలించిన రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కలిసి రైతులతో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరికీ అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో జగ్గంపేట మండలంలో అపార నష్టం కలిగిన ప్రాంతాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూతో కలిసి పర్యటిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా దళారులు వద్ద తక్కువ రేటుకే ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం మీ వద్ద ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర ఇస్తుందని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 250 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కోరారని అవసరం అయితే 350 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని మంత్రి అన్నారు. రెండు రోజులపాటు ఆగితే మీకు కనీస మద్దతు ధాన్యాన్ని కల్పించి కొనుగోలు చేస్తామని సంచులు కూడా అవసరమైన మేర అందిస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు దారుణంగా విమర్శలు చేస్తున్నాయని గత ప్రభుత్వం కన్నా ఈ సంవత్సరం 11 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి 11,300 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేమని అన్నారు. తడిసిన ధాన్యంపై సాయంత్రం నాలుగు గంటలకు ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్ష ఏర్పాటు చేసి దీనిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆ రెండు దేశాలు సహకార స్ఫూర్తితో సమస్యలను పరిష్కరించుకోవాలి...



అమరావతి: ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడు కు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జనసేన అధినేత , ఏపీ డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. "నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నాను" అని పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు."కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది"... అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు.నాడు చెప్పాం.. నేడు చేస్తున్నాం...అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్లు నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు.

# సంపాదకీయం

మంగళవారం 06-05-2025

## వేలకు రానున్న బంగారం

ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. బంగారం ధరలు భారీగా తగ్గడం లేదా పెరగడం అనేది అంతర్జాతీయ మార్కెట్ల పై ఆధారపడి ఉంటుంది సాధారణంగా స్టాక్ మార్కెట్లు పతనం అయినప్పుడు, బంగారం ధర పెరుగుతుంది. అదే సమయంలో స్టాక్ మార్కెట్ మళ్లీ లాభాల బాట పట్టినప్పుడు బంగారం ధర తగ్గుతుంది ఈ రెండింటికి దగ్గర సంబంధం ఉందిప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి నుండి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కార్మిక దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాలో సంతృప్తికరమైన ఉపాధి గణాంకాలు, అమెరికా–చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలను తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలను తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసిశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్‌లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానిని బలపరిచే అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంక తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారంలో పెట్టేందుకు ఎక్కువగా ఇష్టపడతారు. గతేడాది ఏప్రిల్ నెలలో 10గ్రాముల 24క్యారట్ల గోల్డ్ రేటు రూ.75వేలుగా ఉంది. అప్పటి నుంచి దాదాపు 25శాతం వరకు గోల్డ్ రేటు పెరిగింది. 2025 ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టగానే చైనా సహా ప్రపంచ దేశాలు అన్నింటిపైన సుంకాలు పెంచేశారు. వాణిజ్య యుద్ధం కారణంగా బంగారం ధరలు రికార్డు స్థాయిలను నమోదు చేశాయి. ప్రస్తుతం గోల్డ్ రేటు క్రమంగా తగ్గుతుంది.ఏంజెల్ వన్‌లో కమోడిటీస్, కరెన్సీల చీఫ్ టెక్నికల్ రీసెర్చ్ అనలిస్ట్ తేజస్ అనిల్ షిగ్రేకర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. దక్షిణ కొరియా, జపాన్, భారతదేశంతో సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనలతోపాటు.. చైనా, అమెరికా మధ్య ట్రేడ్ వార్ ఉధృతి కూడా కాస్త తగ్గుముఖం పట్టింది. దీంతో బంగారం ధరలు తగ్గుదలకు కారణం అవుతున్నాయని తెలిపారు.నిర్మల్ బ్యాంగ్ కమోడిటీస్ రీసెర్చ్ హెడ్ కునాల్ షా మాట్లాడుతూ.. రాబోయే మూడు నుంచి నాలుగు నెలల్లో అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సు కు 3,000 డాలర్ల లేదా 2,950 డాలర్లకు చేరుకుంటుంది. భారత్ లో 10గ్రాముల 24క్యారట్ల గోల్డ్ రేటు రూ. 88,000 దిగువకు పడిపోతుందని ఆయన అంచనా వేశారు. ఇదే అభిప్రాయాన్ని ఏంజెల్ వన్ కు చెందిన అనిల్ షిగ్రేకర్ వ్యక్తం చేశారు. వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం వల్ల బంగారంపై ఇన్వెస్టర్ల పెట్టుబడి తగ్గుతుందని, తద్వారా రాబోయే కొద్దికాలంలో గోల్డ్ రేటు మరింత తగ్గుతుందని అంచనా వేశారు.బంగారాన్ని సేఫ్ ఇన్వెస్ట్మెంట్ అని పిలుస్తారు. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా బంగారానికి డిమాండ్ ఏర్పడి ధరలు భారీగా పెరుగుతాయి. అయితే మళ్లీ స్టాక్ మార్కెట్లో లాభాల బాట పట్టిందంటే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం నుంచి తొలగించి స్టాక్ మార్కెట్లో పెడతారు.

# ఇక స్పీడ్ స్పీగ్ గా హైడ్రా చర్యలు



హైదరాబాద్, మే 5, హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం రేవంత్ రెడ్డి సర్కార్.. హైడ్రాను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కాగా.. ప్రభుత్వ భూములు, చెరువులు, పేదల ఇళ్ల స్థలాలు, పార్కులు, రహదారులను ఆక్రమించే వారిపై ఇకపై కఠిన చర్యలు తీసుకోనేందుకు సిద్ధమైంది. ఇసుక అక్రమ రవాణా, చెరువులు, బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నేరుగా జైలుకు పంపడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే, ఈ నెల 8న బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయం పక్కనే ఒక ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనుంది.ఆక్రమణల కూల్చివేతలో ఇప్పటికే దూకుడుగా వ్యవహరిస్తున్న హైడ్రా, ఇకపై ఆక్రమణదారులను జైలుకు పంపేందుకు కూడా వెనుకాడబోదని హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ స్పష్టం చేశారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ యొక్క విధివిధానాలను వివరించారు. హైడ్రా ఇప్పటికే వందల ఎకరాల ప్రభుత్వ భూములను, అనేక చెరువులు, పార్కులు, నాలాలను ఆక్రమణదారుల నుంచి కాపాడిందని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఈ ఆక్రమణలకు సంబంధించిన 50కి పైగా కేసులు వివిధ పోలీస్ స్టేషన్లలో విచారణ దశలో ఉన్నాయని.. హైడ్రా ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో ఈ కేసులన్నీ తక్షణమే హైడ్రాకు బదిలీ అవుతాయన్నారు. అంతేకాకుండా, కొత్తగా నమోదయ్యే ఆక్రమణల కేసులు కూడా ఇకపై వేగంగా పరిష్కరించనున్నట్టు రంగనాథ్ తెలిపారు. ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు వెనుక హైడ్రా రెండు ముఖ్యమైన లక్ష్యాలను నిర్దేశించుకున్నట్టు రంగనాథ్ వివరించారు. మొదటిది, ఆక్రమణ సమస్య యొక్క మూలాల్లోకి వెళ్లి,ముఖ్యంగా చెరువుల ఆక్రమణలను పూర్తిగా నివారించడం. రెండవది, నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అధికారులు, సిబ్బంది, ఆక్రమణదారులను పక్కా ఆధారాలతో గుర్తించి, చట్ట ప్రకారం కఠినంగా శిక్షించడం, వారిని జైలుకు పంపడం.ప్రస్తుతానికి ఈ ప్రత్యేక పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ స్థాయి అధికారి నేతృత్వంలో ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 60 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహించనున్నట్టు రంగనాథ్ తెలిపారు. భవిష్యత్తులో ఫిర్యాదుల సంఖ్య పెరిగితే, ఈ పోలీస్ స్టేషన్ల సంఖ్యను కూడా పెంచే అవకాశం ఉందన్నారు. ఆర్థిక నేరాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సైబర్ నేరాల్లో సీసీఎస్ పోలీసులు ఎలా ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తారో, అదే తరహాలో హైడ్రా పోలీసులు కూడా ఆక్రమణదారుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తారని తెలిపారు. నేరానికి సంబంధించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకుని.. నిందితులను చట్ట ప్రకారం శిక్షిస్తారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.చెరువుల ఆక్రమణ అనేది సాధారణంగా నిర్మాణ వ్యర్థాలు డంపింగ్ చేయడంతో ప్రారంభమవుతుందని హైడ్రా కమిషనర్ తెలిపారు. సెల్లార్ తవ్వకాల్లో వచ్చే మట్టి, కూల్చిన భవనాల వ్యర్థాలు, ఇతర చెత్తతో చెరువులను పూడ్చి, వాటిపై అక్రమ నిర్మాణాలు చేపట్టి విక్రయించడం ఏళ్లుగా కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకు అధికారులు ఫిర్యాదు చేస్తే స్థానిక పోలీసులు కేవలం వాహనాల డ్రైవర్లపై మాత్రమే నామమాత్రపు కేసులు నమోదు చేసేవారని... కానీ, హైడ్రా ఇకపై ఈ సమస్య మూలాల్లోకి వెళ్తుందని పేర్కొన్నారు. హైడ్రా ప్రత్యేక పోలీస్ స్టేషన్ అందుబాటులోకి వస్తే,అక్రమ నిర్మాణ సంస్థలు, చెరువులను పూడ్చే వాహనాల యజమానులు, ప్రధాన ఆక్రమణదారులను వేర్వేరు కఠినమైన చట్టాల కింద అరెస్టు చేసి జైలుకు పంపిస్తారు. ఈ చర్యలతో ప్రభుత్వ భూములు, జలవనరుల ఆక్రమణకు ఇకపై గట్టిగా అడ్డుకట్ట పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# లోకల్ బాడీ ఎన్నికలకు అంతా సిద్ధం

నల్గొండ మే 5, స్థానిక సంస్థలకు ఎన్నికలు జులైలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కుల గణన కారణంగా ఎన్నికలు వాయిదా పడినప్పటికీ, నిధుల కొరతతో ప్రభుత్వం నష్టపోతున్నందున ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. బీసీ నాయకులతో సమావేశమై ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని చెప్పగా.. వారు కూడా సమ్మతించారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చిహ్నాల ఖరారు, బ్యాలెట్ పత్రాల ముద్రణ వంటి ముందస్తు ఏర్పాట్లను కూడా ఎన్నికల సంఘం పూర్తి చేసిందిఇప్పటికే పదవీ కాలం ముగిసిన గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. రెండు నెలల క్రితమే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసినప్పటికీ, కుల గణన, బీసీ రిజర్వేషన్ పెంపు ప్రక్రియతో స్థానిక ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేసింది. స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగ నియామకాల్లో విడివిడిగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీ తీర్మాన చేసి కేంద్రం ఆమోదం కోసం పంపింది.కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని ఇటీవల నిర్ణయించింది. ఈ సంవత్సరం చివరిలో జన గణన ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జనాభా సర్వే పూర్తి కావడానికి కనీసం రెండేళ్లకు పైగా సమయం పడుతుంది. పంచాయతీల పదవీ కాలం 2024 జనవరి 31వ తేదీన, జిల్లా, మండల పరిషత్‌ల గడువు 2024 జులైలో ముగిసింది. స్థానిక సంస్థలకు పాలక మండళ్లు లేకపోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చే నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. కాబట్టి, ఎన్నికలు ఇంకా ఆలస్యం అయితే ప్రభుత్వం ప్రతి సంవత్సరం 1,500 కోట్లు నష్టపోతుంది.కేంద్రం కుల గణనపై ప్రకటనతో కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించి ఎన్నికల గురించి చర్చించారు. పాలక మండళ్లు లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోతోందని వివరించారు. పంచాయతీలకు నిధులు, సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి ఉందని తెలిపారు. కుల గణన పూర్తయ్యే వరకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా వేచి ఉండలేమన్న సీఎం అభిప్రాయంతో చాలా మంది నాయకులు ఏకీభవించారు.తెలంగాణలో కుల గణనకు, స్థానిక సంస్థల ఎన్నికలకు ఎటువంటి సంబంధం లేదని, ఎన్నికలకు వెళ్లవచ్చని రేవంత్ రెడ్డి చెప్పారు. అవసరమైతే ఇప్పటికే ఉన్న రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు కూడా బీసీ నాయకులు అంగీకరించారు. కాకపోతే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం టిక్కెట్ల హామీ ఇవ్వాలని సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, చిహ్నాలను ఖరారు చేయడం మరియు రాష్ట్రంలో బ్యాలెట్ పత్రాలను ముద్రించడం వంటి ముందస్తు ఎన్నికల కసరత్తులను రాష్ట్ర ఎన్నిక సంఘం ఇప్పటికే పూర్తి చేసింది. ఫిబ్రవరిలోనే మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారులను కూడా కోరింది.

# పెద్దపల్లిలో నేతల మధ్య కోల్డ్ వార్

కరీంనగర్, మే 5, ఇద్దరూ మాజీ ఎమ్మెల్యేలే. అంతేకాదు?వారిద్దరు సొంతపార్టీ నేతలే. కానీ ఎన్నడూ కలవరు..మాట్లాడుకోరు. సొంతపార్టీలో ఉంటూ ఇద్దరూ కలిసి అధికార పార్టీపై పోరాడాల్సింది పోయి?ఆధిపత్యపోరు కోసం కయ్యానికి కాలుదువ్వుతున్నారట. జిల్లా అధ్యక్షుడికి సహకరించకుండా?మాజీ ఎమ్మెల్యే దూరంగా ఉండడం ఇప్పుడు పెద్ద చర్చకే దారి తీస్తుంది. అయితే ఆ మాజీ ఎమ్మెల్యే వ్యహరిస్తున్న తీరు ఇప్పుడు ఆ జిల్లా రాజకీయాల్లోనే కాదు..పార్టీలోను చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటోంది. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, జిల్లా అధ్యక్షుడు చందర్ ఇద్దరూ సఖ్యతగా ఉన్నప్పటికి..మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాత్రం వీళ్లతో కలిసి రావడం లేదట. జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు సైతం అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారట. తన నియోజకవర్గంలో మరొకరి పెత్తనాన్ని మనోహర్ రెడ్డి అస్సలు సహించడంలేదని టాక్. దీంతో జిల్లా కేంద్రంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను సైతం ఎవరి పరిధిలో వారు నిర్వహించుకుంటున్నారు.ఏదైనా కార్యక్రమాన్ని నిర్వహంచాల్సి వస్తే జిల్లా కేంద్రం పెద్దపల్లిలో కాకుండా రామగుండం, మంథనిలో నిర్వహిస్తున్నారట గలాబీ నేతలు. మనోహర్ రెడ్డి ఆదేశిస్తే తప్ప ఆయన అనుచరులు పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడంలేదట. ఇలాంటి పరిస్థితుల్లో రామగుండం నుండి చందర్ తన శ్రేణులను తీసుకొస్తే..మనోహర్ రెడ్డి అనుచరులు రచ్చకు దిగుతున్నారట. దీంతో జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమాశాలు కాస్తా రసాభాసగా మారుతున్నాయట. ఇటీవల ఎమ్మెల్సీ కవిత జిల్లాకు వచ్చిన సందర్భంలో ఇరువర్గాలు బాహాబాహికి దిగడంతో వర్గపోరు బహిర్గతంది.జిల్లా అధ్యక్షుడి హోదాలో కోరుకంటి చందర్ గోదావరి తల్లి కన్నీటి గోస పేరిట రామగుండం నుంచి కొండపోచమ్మసాగర్ వరకు పాదయాత్ర చేసి కేసీఆర్ ను కలిశారు. పాదయాత్రలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొన్నప్పటికి..మనోహర్ రెడ్డి మాత్రం ఎక్కడా కన్పించకపోవడం చర్చనీయాంశమైంది.కనీసం పెద్దపల్లి మీదుగా సాగుతున్న పాదయాత్రకు సంఘీభావం తెలపలేదట.జిల్లా అధ్యక్షుడిగా ఉన్న చందర్ కు మనోహర్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకరించడం లేదనేది ఆ పార్టీలో అంతా ఓపెన్ గానే చెప్పుకుంటున్నారు. అందుకే జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కోరుకంటి చందర్..అధికార పార్టీపై నిరసన కార్యక్రమాలు నిర్వహించాలన్నా..పార్టీ బలోపేతం కోసం ఏమైనా నిర్ణయాలు తీసుకోవాలన్నా కాస్తా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందట.

ఇలా జిల్లా అధ్యక్షుడిని ముందుకు నడవ నీయకుండా రకరకాల డిమాండ్లతో మనోహర్ రెడ్డి అడ్డు పడుతుండడంతో ఏం చేయాలో అర్థంకాక కోరుకంటి తల పట్టుకుంటున్నారట. అందుకే తన నియోజకవర్గం వరకే కోరుకంటి పరిమితం అవుతున్నారంటూ నేతలు చెప్తున్నారు.ఓ పక్క నేతలంతా ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పార్టీ అధిష్టానం చెప్తుంటే. పెద్దపల్లిలో మాత్రం నేతల మధ్య సఖ్యత లోపించి పార్టీ కార్యక్రమాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. అధికార పార్టీని ఢీకొని మరోసారి అధికారంలోకి రావాలంటే..కలిసి కట్టుగా నడవాల్సిన నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటే ఎలా అంటూ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో కూడా మాజీల హోదాలోనే రాజకీయాలు సాగించాల్సి ఉంటుందంటూ సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలో ఇద్దరు నేతల మధ్య జరుగుతున్న ఇంటర్నల్ వార్ ను పార్టీ అధిష్టానం ఏ విధంగా చక్కదిద్దుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాబోయే కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఇలాంటి సమయంలో ఇద్దరూ కలిసి ముందుకు నడిచి పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఇద్దరిపై ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి హామీ పనులు వ్యవసాయంకు అనుసంధానం చెయ్యాలి

కొడిమ్యాల,పేద కూలీలకు, అణగారిన వర్గాలకు, చేతి నైపుణ్యం లేని వారికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం రూపొందించారు. ఈ గ్రామీణ ఉపాధి హామీ పనులను వ్యవ్యసాయం కు అనుసందించాలి. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాన్ని 2005లో కూలీలకొరకు రూపొందించింది. కాని పనులు సరిగా లేక పోవడంతో అక్కడక్కడా అరకొర వసతులతో పనులు చేస్తూ గుట్టలను చూసుకొని పనులు చేస్తున్నారు. దీనితో కూలీలకు సరైన వేతన చెల్లింపులు జరుగడం లేదు. అదే వ్యవసాయానికి అనుసంధానం చేసి మండలంలో ఎంతమంది కూలీలు ఉన్నారో లెక్కతీసి వారిని గ్రూపులుగా చేసి ఏ రైతుకు ఎంతమంది కూలీలు అవసరమున్నారో చెపితే అరైతు తో కూలీలను అప్పజెప్పి పంపియ్యాలి దీనికి రైతును కూడ బాధ్యత ఉండేలా భాగస్వామ్యం చేసి వారినుండి ధరఖాస్తు స్వీకరించాలి. దీనితో రైతు కు పూర్తి పనిదినాలు కల్పించవచ్చు. ఇప్పటి కె ఉపాధి హామీ పథకం నీరు కారిపోతుంది. కూలీలకు పనులు లేక అక్కడక్కడా తవ్వుతూ క్యూబిక్ మీటర్లు లెక్కచేసి డబ్బులు తీసుకుంటున్నారు. పనులు రికార్డులకే పరిమితమవుతున్నాయి.100రోజుల పని దినాలనుండి 150రోజుల పని దినాలకు పెంచాలని కూలీలనుండి డిమాండ్ పెరుగుతుంది. గతంలో 180వరకు వేతనం ఉంటే కూలీలకు 120వేతనం అందుతుండేది. ఇప్పుడు 307రూపాయలు వస్తే కూలీలకు 280అందుతుంది. ఉపాధి కూలీలకు పని నిదినాలు పెంచి 400రూపాయలు వేతనం ఇయ్యాలని డిమాండ్ కూలిలనుండి పెరుగుతుంది.

## శ్మశానంలో దందా...

హైదరాబాద్, మే 5, మనిషి బతికున్నంత కాలమే కష్టాలు అనుకుంటే పొరపాటే. మరణించిన తర్వాత కూడా దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ‘‘బతికున్నప్పుడు విలువివ్వకపోయినా.. చావుకైనా గౌరవం ఇవ్వాలి కదా’’. కనీసం చనిపోయిన తర్వాతైనా గౌరవంగా అంతిమ సంస్కారాలు జరగాలనుకుంటే.. అక్కడ కూడా దందాలు నడిపిస్తున్నారు కొందరు దరిద్రులు. అచ్చంగా “శవాల మీద పేలాలేరుకోవటం అంటే ఇదేనేమో” అన్న సామెతను గుర్తుచేసేలా సాగుతున్న దందా ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కాదు.. తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్‌లోనే.రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్ ప్రాంతంలో కొందరు వ్యక్తులు.. చనిపోయిన వారి మృతదేహాలను అడ్డం పెట్టుకొని డబ్బులు వసూలు చేస్తున్నారు. శవాన్ని పూడ్చాలన్నా, దహనం చేయాలన్నా వేలకు వేలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో సొంతవారిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు అంత్యక్రియలు ఎలా నిర్వహించాలో తెలియక మరింత వేదనకు గురవుతున్నారు. బతికున్నప్పుడే నిలువునా దోచేస్తున్నారని జనాలు గగ్గోలుపెడుతుంటే.. చచ్చిన తర్వాత శవాలకు కూడా పూడ్చేందుకు, కాల్చేందుకు రేట్లు పెట్టి దోచుకుంటుండటం సమాజంలో పరిస్థితులకు అద్దం పడుతోంది.స్థానికుల కథనం ప్రకారం, బుద్వేల్ పరిసరాల్లోని శ్మశానాలపై కొందరు పెత్తనం చెలాయిస్తున్నారు. ఒక్కో మృతదేహాన్ని పూడ్చి పెట్టడానికి లేదా దహనం చేయడానికి రూ. 30 వేల నుంచి అంతకు మించిన మొత్తాన్ని డిమాండ్ చేస్తున్నారు. కనీసం రూ. 15 వేలు ఇస్తేనే అంత్యక్రియలకు అనుమతిస్తున్నారు.తాజాగా జరిగిన ఒక ఘటనలో.. ఒక కుటుంబం అంత డబ్బు ఇవ్వలేకపోవడంతో ఏకంగా ఏడు గంటల పాటు మృతదేహాన్ని శ్మశానంలోనే అనాథ శవంలా ఉంచేశారంటే ఎంత కఠినంగా ఈ దందా నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి దారుణమైన పరిస్థితులు చూస్తుంటే సమాజంలో మానవత్వం పూర్తిగా మంటగలిసిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్నారని ఆరోపిస్తున్నారు. చనిపోయిన తమవారికి కనీసం ప్రశాంతంగా అంతిమ సంస్కారాలు కూడా చేయలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, ఈ అమానవీయ దందాకు అడ్డుకట్ట వేయాలని బాధితులు కోరుతున్నారు.

## మంత్రులకు మీనాక్షి మార్క్ క్లాస్

హైదరాబాద్, మే 5,తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. నేతల మధ్య సమన్వయం చేస్తూ పార్టీని బలోపేతం చేసే బాధ్యతలను అధిష్టానం రాష్ట్ర మంత్రులకు అప్పగించింది. ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలతో పాటు పార్టీకి సంబంధించిన అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. దీనిపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల ఆధారంగా మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించారు.ఆయా జిల్లాకు సంబంధించి పాలనా వ్యవహారాలను చక్కదిద్దే బాధ్యత ఇంచార్జ్ మంత్రులదే అని సీఎం ఆదేశించారు.ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ ఇంచార్జ్ లను సమన్వయం చేసుకొని ముందుకు నడవాలని మంత్రులకు ఆదేశాలిచ్చారు. అయితే ఈ విషయంలో మంత్రులు మాత్రం ఇంచార్జ్ గా ఉన్న జిల్లాల విషయంలో తూతూ మంత్రంగా పర్యటిస్తూ..ఏ మాత్రం పట్టించుకోవడంలేదట. పై నుంచి ఆదేశాలు ఇచ్చినప్పుడు మాత్రమే..ఆ సమయానికి ఒకట్రెండు సమావేశాలు పెట్టి మమా అనిపిస్తున్నారట.జిల్లాల్లో పార్టీ బలోపేతం కావాలంటే మంత్రులు కచ్చితంగా వారికి కేటాయించిన జిల్లాల్లో తరచూ పర్యటనలు చేయాలని ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇంచార్జ్ కేసీ వేణుగోపాల్ స్వయంగా గాంధీభవన్‌లో సమావేశం పెట్టిమరీ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలతో పాటు నేతలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని కేసీ ఆదేశించారు. ఆ తర్వాత కొత్తగా వచ్చిన ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఒకట్రెండు సార్లు ఇదే విషయం స్పష్టం చేశారు.ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు క్లాస్ కూడా తీసుకున్నారని సమాచారం. ఇంచార్జ్ ఇచ్చిన జిల్లాల్లో ఎమ్మెల్యేలను ఎందుకు సమన్వయం చేసుకోవడం లేదని గట్టిగా నిలదీశారు.

# పీఓకే నుంచే ఆపరేషన్స్...

శ్రీనగర్, మే 5, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో లష్కరే తోయిబా (ఎల్ఇటి) ఉగ్రవాద శిక్షణా శిబిరం ఉనికిని వెల్లడిస్తున్న శాటిలైట్ ఫొటోలను భారత నిఘా సంస్థల చేతికి అందాయి. ఏప్రిల్ 22న 26 మంది ప్రాణాలను బలిగొన్న ఘోరమైన పహల్గామ్ ఉగ్రవాద దాడిలో లష్కరే తోయిబా పాత్రపై అనుమానాలు తలెత్తుతున్నాయి. 'జంగల్ మంగళ్ క్యాంప్' అని పిలువబడే ఈ శిక్షణా కేంద్రం పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని మన్సెహ్రా జిల్లాలోని అటార్ సిసా అనే పట్టణంలో ఉంది. నిఘా వర్గాల ప్రకారం.. ఈ శిబిరం చాలా కాలంగా ఎల్ఇటి ఉగ్రవాదులకు కీలక శిక్షణా కేంద్రంగా పనిచేస్తోంది. ఈ శిబిరంలో నివాస ప్రాంతం, మసీదు, అతిథి సమావేశ మందిరాలు, విదేశీ ఉగ్రవాదుల కోసం శిక్షణా మైదానం ఉన్నాయి. శాటిలైట్ ఫొటోలో ఈ శిబిరానికి సమీపంలో ఒక సైనిక భవనం కూడా కనిపిస్తుంది. అంటే ఆ ఉగ్ర శిబిరానికి పాకిస్తాన్ సైన్యం రక్షణగా ఉన్న విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. ఈ శిబిరంలో ఒక పెద్ద గ్రౌండ్‌లో ఆయుధ శిక్షణ, భౌతిక కసరత్తుల కోసం ఉపయోగిస్తున్నారని అధికారులు భావిస్తున్నారు. ఈ శిబిరంపై భారత భద్రతా సంస్థలు, నిఘా సంస్థలు నిరంతరం నిఘా ఉంచాయి. ఈ శిబిరాన్ని భారత భూభాగంలోకి ఉగ్రవాదులను పంపేందుకు ఏర్పాటు చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. లష్కరే కమాండర్లు, పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ మధ్య ఉన్నత స్థాయి సమావేశాలు తరచుగా క్యాంప్ కాంప్లెక్స్‌లోని ఫాగ్లా బీఆర్ ప్రదేశంలో జరుగుతాయని వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ అప్పుడప్పుడు ఇటువంటి సమావేశాలకు హాజరవుతున్నట్లు సమాచారం. ఈ ఫొటోలు బయటికి రావడంతో భారత్-పాకిస్తాన్ సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. ఈ ఫొటోలు రావడంతో భారత్ పీఓకేపై నిఘాను ముమ్మరం చేసింది. పాకిస్తాన్ ఉగ్రవాదానికి ఇస్తున్న మద్దతును గుర్తించి, పాక్‌కు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది భారత్.

# వరస భేటీలు..యుద్ధ మేఘాలు

శ్రీనగర్, మే 5,వినిపిస్తోందా పాకిస్తాన్. ఇది మోదీ లేటెస్ట్ వార్నింగ్. ఆయన చెప్పారంటే చేస్తారంతే.. సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాకిస్తాన్‌కు సూటిగా మోదీ వార్నింగ్ ఇచ్చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునే సమయం ఆసన్నమైందా? రివెంజ్ యాక్షన్ ప్లాన్ రెడీ అయిందా? ఈ నెల 9న జరగనున్న రష్యా విక్టరీ పరేడ్‌కు మోదీ, రాజ్‌నాథ్ సహా భారత్ అగ్ర నేతలు ఎవ్వరూ వెళ్లడం లేదు. రష్యా టూర్ రద్దు చేసుకుని మరీ మోదీ అదే కసరత్తులో ఉన్నారా? భద్రత, యాక్షన్ ప్లాన్‌పై మోదీ, రాజ్‌నాథ్ నేరుగా సమీక్షించడాన్ని ఎలా చూడాలి. ఇక త్రివిధ దళాల అధిపతులతో కీలక సమావేశాలు పూర్తయ్యాయి. దేశవిదేశాలతో దౌత్యపరమైన సంప్రదింపులు పూర్తయ్యాయి. ఈ నెల 9లోపు పాకిస్తాన్‌పై సైనిక చర్య షురూ కానుందా? అసలు సైనికచర్య అంటే ఏంటి? డైరెక్టుగా ఉగ్రవాదులను లేపేస్తే?అవి సర్జికల్ స్ట్రైక్స్. ఆ ఉగ్రవాదుల వెనుక ఉన్న పాక్‌కి బుద్ధి వచ్చేలా యుద్ధం ప్రకటిస్తే? అది సైనిక చర్య. దీనికోసమే ఇప్పుడు దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇక కలలో కూడా ఊహించని రీతిలో ఉగ్రవాదులను శిక్షిస్తామని కొద్ది రోజుల క్రితమే బిహార్‌లో మోదీ చెప్పారు. ప్రధాని మోదీతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇండియన్ నేవీ చీఫ్ దినేష్ త్రిపాఠి భేటీ అయ్యారు. అరేబియా సముద్రంలో నౌకా దళ సన్నద్ధతపై చర్చించారు. అంతకు ముందు ప్రధాని మోదీతో జమ్ముకశ్మీర్ సీఎం అబ్దుల్లా భేటీ అయ్యారు. జమ్ముకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై చర్చించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మోదీతో ఆయనకు ఇది తొలి సమావేశం కావడం గమనార్హం.

# ముస్లిం దేశాల మద్దతు కోసం పాకిస్తాన్ యత్నం

లాహోర్, మే 5,జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, భారత్?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, దీని వెనుక పాకిస్తాన్ సైన్యం మరియు ఉగ్రవాద సంస్థల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెలువడ్డాయి. భారత్ ప్రతీకార చర్యలకు సిద్ధమవుతుండగా, పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ యుద్ధాన్ని నివారించేందుకు అంతర్జాతీయ సహకారం కోరుతూ దౌత్యపరమైన ప్రయత్నాలు చేస్తున్నారు.పహల్గాంలోని బైసరన్ మైదానంలో జరిగిన ఈ దాడి, భారత్‌లోని పర్యాటకులపై లక్ష్యంగా సాగిన అత్యంత ఘోరమైన ఉగ్రదాడుల్లో ఒకటిగా నిలిచింది. ఈ దాడిని లష్కర్?ఎ?తొయిబా తో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సంస్థ తామే చేసినట్లు మొదట ప్రకటించినప్పటికీ, తర్వాత ఆ ప్రకటనను ఉపసంహరించుకుంది. ఈ దాడి వెనుక పాకిస్తాన్ సైన్యం మరియు ఉగ్రవాద సంస్థల సమన్వయం ఉన్నట్లు భారత గూఢచార సంస్థలు ఆరోపించాయి. ఈ ఘటన భారత్‌లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది, మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దీనికి గట్టి సమాధానం ఇవ్వాలని నిర్ణయించింది.భారత్ ప్రతీకార చర్యలుదౌత్య చర్యలు: భారత్ పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను తెంచుకుంది, వాఘా సరిహద్దును మూసివేసింది, మరియు పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేసింది.సింధు నదీ ఒప్పందం రద్దు: 1960లో రూపొందిన సింధు నదీ ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకుంది, దీనిని పాకిస్తాన్ 'యుద్ధ చర్య'గా అభివర్ణించింది.సైనిక సన్నద్ధత: భారత సైన్యం సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉంటూ, లైన్ ఆఫ్ కంట్రోల్ (ఒసీఅ) వెంబడి పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు గట్టిగా స్పందిస్తోంది.పాకిస్తాన్ భయాందోళన..పహల్గాం దాడి తర్వాత భారత్ యొక్క కఠిన వైఖరి మరియు అంతర్జాతీయ మద్దతు పాకిస్తాన్‌ను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ యుద్ధాన్ని నివారించేందుకు వివిధ దేశాలతో దౌత్య సంప్రదింపులు జరుపుతున్నారు.ఐక్యరాజ్యసమితి: షరీఫ్ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్‌తో సంప్రదించి, భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతలను తగ్గించేందుకు మధ్యవర్తిత్వం చేయాలని కోరారు.గల్ఫ్ దేశాలు: సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), మరియు కువైట్ రాయబారులతో సమావేశాలు నిర్వహించి, భారత్‌పై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. షరీఫ్ సౌదీ అరేబియా రాయబారితో జరిగిన సమావేశంలో దక్షిణాసియాలో శాంతి కోసం పాకిస్తాన్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.చైనా మరియు రష్యా: పాకిస్తాన్ ఈ రెండు దేశాలను సంప్రదించి, భారత్ యొక్క సంభావ్య దాడిని నిరోధించేందుకు సహకారం కోరింది. పాకిస్తాన్ ఈ దాడిపై నిష్పక్షపాత విచారణ కోసం కూడా పిలుపునిచ్చింది.భారత్ నుంచి సంభావ్య దాడిని ఎదుర్కొనేందుకు పాకిస్తాన్ సైన్యం రక్షణాత్మక చర్యలను చేపట్టింది. లష్కర్?ఎ?తొయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అదనపు భద్రత కల్పించడం, ఔ?ఇ వెంబడి సైనిక సన్నద్ధతను పెంచడం, మరియు సరిహద్దు ప్రాంతాల్‌ఆహార సరఫరా నిల్వలను పెంచడం వంటి చర్యలు తీసుకుంది.పహల్గాం దాడిని అనేక దేశాలు ఖండించాయి, మరియు భారత్ యొక్క ప్రతీకార చర్యలకు మద్దతు ప్రకటించాయి. ఈ ఘటన అంతర్జాతీయంగా పాకిస్తాన్‌ను ఒంటరిగా నిలబెట్టింది.భారత్‌కు మద్దతు ప్రకటించిన దేశాలుఅమెరికా: యుఎస్ స్టేట్ సెక్రటరీ మార్కో రూబియో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సంప్రదించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు.

అమెరికా భారత్ యొక్క 'స్వీయ రక్షణ హక్కు'ను గుర్తించింది.యూరోపియన్ దేశాలు: యూకె, డెన్మార్క్, మరియు స్విట్జర్లాండ్ వంటి దేశాలు ఈ దాడిని ఖండించాయి మరియు భారత్‌తో సహకరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి.ఆసియా దేశాలు: దక్షిణ కొరియా జపాన్ భారత్ యొక్క 'ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శూన్య సహనం' విధానాన్ని సమర్థించాయి.పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే దేశాలుచైనా: భారత్?పాకిస్తాన్ సంబంధాల్లో చైనా సంప్రదాయకంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తోంది. పహల్గాం దాడి సందర్భంగా కూడా చైనా పాకిస్తాన్‌కు రాజకీయ మద్దతు అందించే అవకాశం ఉంది.టర్కీ మరియు అజర్బైజాన్: ఈ రెండు దేశాలు కాశ్మీర్ విషయంలో గతంలో పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించాయి మరియు ఈ సందర్భంలో కూడా అండగా నిలిచే సూచనలు ఉన్నాయి.బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లో ఇటీవలి రాజకీయ సంక్షోభం తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు వ్యతిరేకంగా వైఖరి అవలంబిస్తోంది. ఈ నేపథ్యంలో, బంగ్లాదేశ్ పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వవచ్చని అంతర్జాతీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభం..బంగ్లాదేశ్‌లో 2024లో జరిగిన రాజకీయ అస్థిరత తర్వాత, ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వం భారత్‌తో సంబంధాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ, పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను పెంచుకుంటోంది. బంగ్లాదేశ్ యొక్క ఈ కొత్త వైఖరి భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్తాన్‌కు రాజకీయ ప్రయోజనం చేకూర్చవచ్చు. అయితే, బంగ్లాదేశ్ యొక్క ఆర్థిక మరియు రాజకీయ అస్థిరత దీనిని పరిమితం చేయవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పహల్గాం దాడి భారత్?పాకిస్తాన్ మధ్య యుద్ధ సంభావ్యతను పెంచినప్పటికీ, రెండు దేశాలూ అణ్వాయుధ శక్తులు కావడం వల్ల జాగ్రత్తగా వ్యవహరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.భారత్ యొక్క గత ప్రతీకార చర్యలు (2016లో ఉరి, 2019లో పుల్వామా) సర్జికల్ స్ట్రైక్‌లు మరియు ఎయిర్‌స్ట్రైక్‌ల రూపంలో ఉన్నాయి. పహల్గాం దాడి కూడా ఇలాంటి ప్రతీకార చర్యలకు దారితీయవచ్చు.పాకిస్తాన్ సైన్యం ఈ దాడిని దేశీయ రాజకీయ సంక్షోభం నుండి దష్టి మళ్లించేందుకు ఉపయోగించుకున్నట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి.అమెరికా, ఐక్యరాజ్యసమితి, మరియు గల్ఫ్ దేశాలు రెండు దేశాలను శాంతియుత సంప్రదింపులకు ప్రోత్సహిస్తున్నాయి.చైనా మరియు రష్యా వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ, అవి కూడా ఓపెన్ యుద్ధాన్ని నివారించేందుకు ఒత్తిడి చేయవచ్చు.

# రేవంత్ పై హామీల ఒత్తిడి

హైదరాబాద్, మే 5, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రూ.8.5 లక్షల కోట్ల అప్పులు చేసినట్లు ఆరోపిస్తూ, ఈ అప్పుల భారమే ప్రస్తుత ఆర్థిక సంక్షోభానికి కారణమని పేర్కొంటున్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను సమతుల్యం చేయడానికి రేవంత్ "పద్మనాభ స్వామి లెక్కలు" వేస్తున్నట్లు స్వయంగా సెటైర్ వేసుకున్నారు. అయితే, ఆర్థిక సంక్షోభం ఒక్క తెలంగాణకే పరిమితం కాదు.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కూడా ఆదాయానికి మించిన ఖర్చులతో సతమతమవుతున్నాయి.తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు కంచె గచ్చిబౌలి భూములను బాండ్ల రూపంలో మార్చి రూ.10 వేల కోట్ల నిధులను సమీకరించింది. ఈ నిధులతో కొన్ని ఎన్నికల హామీలు మహాలక్ష్మి పథకం, రైతు భరోసా వంటివి నెరవేర్చినప్పటికీ, ఇంకా అనేక హామీలు నెరవేర్చాల్సి ఉంది. రాష్ట్ర ఆదాయం పరిమితంగా ఉండటం, అప్పుల సేవకు భారీ మొత్తం కేటాయించాల్సి రావడంతో కొత్త పథకాలకు నిధుల కొరత ఏర్పడింది. రేవంత్ ఈ ఆర్థిక ఇబ్బందులను ప్రజలకు వివరిస్తూ,మునుపటి ప్రభుత్వం చేసిన అప్పులే ఈ పరిస్థితికి కారణమని వాదిస్తున్నారు.రేవంత్ రెడ్డి ఆర్థిక కష్టాలను వివరించినప్పటికీ, ప్రజలు ఈ "బీద రాగం"ను ఎంతవరకు ఒప్పుకుంటారనేది ప్రశ్న. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఉచిత పథకాలు, ఆర్థిక సాయం వంటి హామీలతో ప్రజలను ఆకర్షిస్తారు. తెలంగాణలోనూ గతంలో అమలైన రైతు బంధు, ఆసరా పెన్షన్ వంటి పథకాలు ప్రజలను ఉచిత సాయానికి అలవాటు చేశాయి. ఒకసారి రూ.10 వేల సాయం అందిస్తే, తదుపరి రూ.20 వేల ఆశించే మనస్తత్వం ప్రజల్లో ఏర్పడింది. ఇప్పుడు "డబ్బులు లేవు" అనే వాదన ప్రజలను సంతృప్తి పరచడం కష్టం. ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకోమని కోరడం కంటే, హామీలను నెరవేర్చడంపైనే ప్రజలు దృష్టి పెడతారు.తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా బలమైన సామర్థ్యం కలిగిన రాష్ట్రం. హైదరాబాద్ వంటి ఆర్థిక కేంద్రం, ఐటీ రంగం, రియల్ ఎస్టేట్, వ్యవసాయ ఆదాయం రాష్ట్రానికి గణనీయమైన నిధులను అందిస్తాయి. అయితే, రాజకీయ ప్రయోజనాల కోసం అనవసర హామీలు, అప్పులపై ఆధారపడటం వల్ల ఈ సంపద సరిగా వినియోగించబడటం లేదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అవసరమైన పథకాలకు మాత్రమే నిధులు కేటాయించి, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తే తెలంగాణ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడవచ్చు. ఉదాహరణకు, రాష్ట్రంలో రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయిస్తే దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.రేవంత్‌రెడ్డి ఆర్థిక సంక్షోభాన్ని నిర్వహించడంలో రాజకీయ ఒత్తిడిని కూడా ఎదుర్కొంటున్నారు.ప్రజలు హామీల నెరవేర్పును ఆశిస్తుండగా, ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయి. రాజకీయంగా జవాబుదారీగా ఉండాలనే ఒత్తిడితో, రేవంత్ తక్షణ ఫలితాలను ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు.అయితే, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవడం అనివార్యం. ఉచిత పథకాలను పరిమితం చేసి, ఆదాయ వనరులను పెంచే విధానాలపై దృష్టి పెట్టడం ద్వారా ఈ సంక్షోభాన్నిఅధిగమించవచ్చు.ప్రజలు రాజకీయ హామీల కంటే ఆచరణీయ ఫలితాలను ఆశిస్తున్నారు. ఉచిత పథకాలు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు, ఆర్థిక స్థిరత్వం వంటివి దీర్ఘకాలంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయి. రేవంత్ రెడ్డి ఈ అంచనాలను అర్థం చేసుకొని, ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడానికి పారదర్శకమైన, ఆచరణీయ విధానాలను అమలు చేయాల్సి ఉంది.లేకపోతే, ప్రజల అసంతృప్తి రాజకీయంగా ప్రతిపక్షాలకు లబ్ధి చేకూర్చే అవకాశం ఉంది.

# కర్రెగుట్టలో పట్టు చిక్కినట్టేనా

వరంగల్, మే 5, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న కర్రెగుట్టలపై భద్రత బలగాలు భారీ ఆపరేషన్ కొనసాగుతోంది. తొమ్మిది రోజులుగా కొనసాగిన ఆపరేషన్‌లో ఒక్కో అడుగు ముందుకేసి మావోయిస్టు డెన్‌ను ధ్వంసం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంటకాలు దాటుకొని మావోయిస్టుల అడ్డాలో జాతీయ జెండాను ఎగరేశారు.కర్రెగుట్టలపై సీఆర్పీఎఫ్ బలగాలు పైచేయి సాధించాయి. మావోయిస్టులకు చెక్ పెట్టడానికి ఆపరేషన్ కర్రెగుట్టలను చేపట్టాయి బలగాలు. డ్రోన్లు, హెలికాప్టర్లతో ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మావోయిస్టులకు డెన్‌గా ఉన్న ప్రాంతాలను గుర్తించిన భద్రత బలగాలు ఆ ప్రాంతాలు స్వాధీనం చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా కర్రెగుట్టలో వేలాది బలగాలు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టి సీఆర్పీఎఫ్ బెస్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతుంది.కర్రెగుట్టల్లో వేలాది మంది మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో దాదాపు పది రోజుల క్రితం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.అయితే నిజంగానే ఇక్కడ మావోయిస్టులు ఉన్నారా అనే అనుమానం కలుగుతోంది. కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సంగతి తెలుసి తప్పించుకుపోయారా? లేదా కర్రెగుట్టల్లో బేస్ క్యాంప్ ఏర్పాటు చేయడానికి బలగాల వ్యూహమా ప్రకారం ఇలాంటి ప్రచారం చేశారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఏమైనా సరే తొమ్మిది రోజులుగా బలగాల ఆపరేషన్ తుది దశకు చేరిందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టులు అమర్చిన వివిధ బాంబులు నిర్వీర్యం చేస్తూ ముందుకు సాగారు. డంపులు స్వాధీనే చేసుకొని సొరంగాలు గుర్తించి లక్ష్యానికి చేరువవుతున్నారు. తాజాగా బలగాలు కర్రెగుట్ట సమీపంలోని ధోబీ కొండను స్వాధీనం చేసుకున్నారు. ధోబీ కొండ కర్రెగుట్టకు చాలా దగ్గరగా ఉంటుంది. ఇప్పటివరకు మావోయిస్టులు ఆక్రమించిన రెండు కొండలను సైనికులు స్వాధీనం చేసుకున్నారు. నీలం సారాయ్ కొండను స్వాధీనం చేసుకున్న తర్వాత ధోబీ కొండను స్వాధీనం చేసుకున్నారు. ఆ కొండలపై బలగాలు జాతీయ జెండాను ఎగరవేశాయి. దీంతో కర్రెగుట్టల ప్రాంతంలో నిరంతర సెర్చ్ ఆపరేషన్ జరగనుంది. ఈ టైంలోనే కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ స్వయంగా కర్రెగుట్ట ప్రాంతానికి చేరుకొని, ఆపరేషన్ వివరాలు సీఆర్పీఎఫ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కర్రెగుట్టలపై సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఐబీ చీఫ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.క్యాంప్ ఏర్పాటుతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ప్రాంతాలకు అందుబాటులో ఉండే విధంగా సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేయనున్నారు. దండకారణ్యంలో మావోయిస్టుల కదలికలపై గట్టిపట్టు సాధించేందుకు ఇది కీలకమైన అడుగ్గా అధికారులు భావిస్తున్నారు.

# ప్రాణాలు తీస్తున్న లిఫ్ట్ లు



హైదరాబాద్, మే 5, ఒకటి కంటే ఎక్కువ అంతస్తులు ఉండే ఇండ్లు, భవనాలు, అపార్ట్‌మెంట్లలో కింది నుంచి పైకి వెళ్లేందుకు సాధారణంగా లిఫ్టులను వాడుతారు. లిఫ్ట్ ద్వారా కింది నుంచి పైఅంతస్తులోకి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెళ్లేలా ఉండాలి. కానీ ప్రాణాలు పోయేలా కాదు. కానీ ఇటీవల చోటుచేసుకుంటున్న సంఘటనలు చూస్తే లిఫ్టులు ప్రాణాలు తీసే యంత్రాలుగా కనిపిస్తున్నాయి.హైదరాబాద్ నగరంలో లిఫ్ట్ ప్రమాదాలు రోజురోజుకూ

### ఈ ఏడాది ఇప్పటివరకు ఆరుగురు మృతి

పెరుగుతున్నాయి. కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాల్లో నాసిరకం లిఫ్టులు.. తక్కువ శ్రద్ధతో నిర్వహణ, అధిక వాడకంతో ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. కేవలం గత నెలలోనే నాలుగు లిఫ్ట్ ప్రమాదాలు జరగడం గమనార్హం. కొన్ని ఘటనల్లో ప్రాణనష్టం జరిగింది. తెలంగాణలో ఇప్పటివరకు లిఫ్ట్ యాక్ట్ అమల్లోకి రాలేదు. భద్రతా ప్రమాణాలు, లిఫ్ట్‌ల నాణ్యత, సరఫరాదారుల అర్హతలు, నిర్వహణ మార్గదర్శకాలు లేకపోవడంతో నిర్మాణదారులు తక్కువ ఖర్చుతో నాసిరకం లిఫ్ట్‌లను ఇన్‌స్టాల్ చేస్తున్నారు. ఇత ర రాష్ట్రాల్లో (కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు) ఇప్పటికే నిషేధించబడిన కొలా ప్సిబుల్ డోర్ లిఫ్టులు రాష్ట్రంలో ఇప్పటికీ వాడుతున్నారు.కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మాణాలు చేపట్టే యజమానులు లిఫ్టులను ఏర్పాటు చేసే విషయంలో మాత్రం తక్కువలో వచ్చే నాసిరకమైనవి ఇన్‌స్టాల్ చేస్తున్నారు. ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వందమంది నివసించే అపార్ట్‌మెంట్లలో కనీసం 6 నుంచి 8 మంది కెపాసిటీ ఉండే లిఫ్టులను ఏర్పాటుచేయాలి.కానీ డబ్బులు తక్కువ అవుతా యని నాలుగు నుంచి ఆరుగురు మాత్రం ఎక్కే కెపాసిటీ ఉన్న లిఫ్టులను ఏర్పాటు చేస్తున్నారు. ఫలితంగా ఓవర్‌లోడ్ వల్ల లిఫ్టు ప్రమాదాలు జరుగుతున్నాయి.

నాలుగేళ్ల బాలుడు నరేందర్ లిఫ్ట్ గేట్‌లో ఇరుక్కొని మృతి

మరో ప్రమాదంలో లిఫ్టులో ఇరుక్కుని వాచ్‌మన్ కుమారుడు అక్కడికక్కడే చనిపోయాడు

మియాపూర్‌లో ఇద్దరు కాంట్రాక్ట్ వర్కర్లకు లిఫ్ట్ ప్రమాదంలో తీవ్రగాయాలు కాగా ఒకరు చనిపోయారు

మాసాబ్ ట్యాంక్‌లో 6 ఏళ్ల బాలుడు లిఫ్ట్‌లో ఇరుక్కొని తీవ్ర గాయాలు

సిరిసిల్లలో ఓ పోలీస్ ఆఫీసర్ లిఫ్ట్ ప్రమాదంలో మృతి

తెలంగాణ ఎలివేటర్స్, ఎస్కలేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీ నర్సింహారావు చెప్పిన ప్రకారం.. చాలా అపార్ట్‌మెంట్లలో ట్రాన్స్‌ఫార్మర్లు లేకుండానే లిఫ్ట్‌లు నడుస్తున్నాయి.

# డాక్టర్ల బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్

మెదక్, మే 5,విధులకు డుమ్మా కొట్టే డాక్టర్ల ఆటలు ఇక చెల్లవు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జీజీహెచ్లో హాజరు నమోదు చేసుకోకుండా విధులకు డుమ్మా కొట్టే డాక్టర్లకు చెక్ పెట్టేందుకు కొత్త విధానం అమలు చేస్తున్నారు. కొత్త హాజరు విధానం మొదలవుతోంది.నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ), ఆధార్ ఎనబుల్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ (ఏఈబీఏఎస్)ను తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయగా ఉమ్మడి జిల్లాలో కొత్త హాజరు విధానానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి, మెదక్ మెడికల్ కళాశాల, జీజీహెచ్లలో విధులునిర్వహిస్తున్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, కాంట్రాక్టు వైద్యులు ఎవరైనా సరే ఫేస్ మార్క్ అటెండెన్స్ వేసుకోవాల్సిందే. గత రెండేళ్లు బయోమెట్రిక్ విధానం అమలు చేయగా, చాలామంది వైద్యులు అటెండెన్స్ వేసుకొని బయటకు వెళ్ళడం సాధారణమైంది.ప్రధానంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, సొంత ఆసుపత్రులున్న వైద్యులు వచ్చామా.. పో యామా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇ లాంటి వ్యవహారాలకు చెక్ పెడుతూ ఎన్ఎంసీ ఫేస్మార్క్ అటెండెన్స్ తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా కొత్త విధానంతో వయస్సు రీత్యా వేలిముద్రలు రాక ఇబ్బంది పడుతున్న వైద్యులకు ప్రయోజనం కలుగనుంది.వైద్యలందరూ కచ్చితంగా తమ మొబైల్ ఫోన్లలో ఫేస్మార్క్ అటెండెన్స్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాల్సిందే. ఈ యాప్ జీజీహెచ్, మెడికల్ కళాశాకు 100 మీటర్ల పరిధిలోనే పనిచేస్తుంది. 100 మీటర్లు దాటితే ఫేస్మార్క్ కట్ అవుతుంది. దీంతో ప్రతినిత్యం గంట, నిమిషాల చొప్పున కూడా జీతాల్లో కోత విధించనున్నారు.దీంతో నిత్యం నిర్ణీత వేళ ల్లో అందుబాటులో ఉండి విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఎన్ఎంసీ అదేశాల మేరకుమెడికల్ కాలేజ్, జీజీహెచ్లో ప్రత్యేకంగా డివైజ్ను ఏర్పాటు చేయనున్నారు. ఫోన్ ద్వారా వీలు కాకుంటే డివైజ్లో ఫేస్మార్క్తో అటెండెన్స్ వేసుకొని విధులు నిర్వర్తించే వెసలుబాటు కల్పించారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, జీజీహెచ్లలో విధులు నిర్వర్తించే ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్, వైద్యులందరూ కచ్చితంగా ఫేస్మార్క్ అటెండెన్స్ వేసుకోవాలి. ఢిల్లీలోని ఎన్ఎంసీ మానిటరింగ్ చేస్తుంది. సమయపాలనతో పాటు నియమ నిబంధనలు పాటించాలి. లేకపోతే జీతాల్లో కోత పడుతుంది. ఈ విధానం వల్ల దుమ్మాలకు చెక్ పడనుంది.

# సంక్షేమ పథకాలపై భారీ సభ

మిర్యాలగూడ,కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక క్యాంపు గ్రౌండ్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై ప్రచార సంబరాలు పేరిట భారీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

విజయ సారథి



# ఏపీలో విచిత్రవాతావరణం

విజయవాడ, మే 5, ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం వరకు భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయి. మంగళవారం వరకు పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు చెట్ల కిందకు వెళ్లి నిలబడరాదని ఏపీ విపత్తులు నిర్వహణ శాఖ సూచించింది. మరోవైపు రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5 డిగ్రీల నుంచి 43 డిగ్రీల మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారుశ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం , అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి-మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆదివారం నాడు మోస్తరు వర్షాలు కురవనున్నాయి. తిరుపతి మంగనెల్లూరులో శనివారం 42.8 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదైంది. బలమైన ఈదురుగాలులు వీచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కిందకు వెళ్లకూడదని సూచించారు. నేడు కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 41-42.5లీఅ మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని, ఎండల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. విశాఖ, అల్లూరి, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు.. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణశాఖ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు విజయవాడ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భారీ ఈదురు గాలులు, ఉరుములతో వర్షం కురుస్తోంది. వాతావరణం చల్లగా మారడంతో సేదదీరుతున్నారు నగర ప్రజలు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా



వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. 5 జిల్లాలకు రెడ్ అలర్ట్, 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారరు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్. ప్రకాశం,కృష్ణా,బాపట్ల, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు చెప్పారు. పిడుగులు కూడా పడొచ్చు. గంటకు 60-85 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఇక అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలుకురవొచ్చు. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని సూచించారు. ప్రకాశం, కృష్ణా, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయంది. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 60-85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయంది. ఇక అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, కాకినాడ, కోనసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది విపత్తుల నిర్వహణ సంస్థ. ఈ జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయంది. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వానలు పడతాయంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని చెప్పింది. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది.

## మూడేళ్లలో ముగింపు సాధ్యమేనా

గుంటూరు, మే 5, అమరావతి రాజధాని రీలాంచ్ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన పూర్తయిన తర్వాత పాత డిజైన్లతోనే నిర్మించాలని నిర్ణయించారు. ఇప్పటికే సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు సంబంధించిన డిజైన్లు పూర్తి కావడంతో పాటు వాటికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఇక నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీనులైన వేదిక నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడేళ్లలో అమరావతి రాజధాని పనులను పూర్తి చేస్తామని చెప్పారు. మోదీ కూడా తన ప్రసంగంలో మూడేళ్లలో పూర్తి అవుతుందని తెలిపారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతలన్నీ మున్సిపల్ మంత్రి నారాయణకు చంద్రబాబు నాయుడు అప్పగించారు.అయితే మూడేళ్లలో అమరావతి నిర్మాణపనులు పూర్తి కావడం అంటే ఆషామాషీ కాదు. 365 రోజులు 24 బీ 7 పనిచేసినా సమయం సరిపోతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పునాదులు తీయడం నుంచి నిర్మాణాలు పూర్తి చేయాలంటే అంత సులువు కాదని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్క టవర్ నిర్మాణం చేయాలంటే ఎంతో సమయం తీసుకుంటుంది. అందుకు అవసరమైన ముడిసరుకుతో పాటు అనుభవజ్ఞులైన ఇంజినీర్లతో పాటు కార్మికులు కూడా అవసరం. అంతా తీసుకున్నా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పరిస్థితులు రాజధాని నిర్మాణ పనులకు తరచూ అంతరాయం ఏర్పరచే అవకాశముందని అంచనాలు వినపడుతున్నాయి వర్షాలు.. తుపానులు... సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం కావడంతో నిత్యం వర్షాలతో పాటు తుపానులు కూడా ఏడాదిలో ఎక్కువ సార్లు వస్తుంటాయి. జులై నెల వచ్చిందంటే ఇక వర్షాలు మామూలుగా పడవు. ఆగస్టు నుంచి కొంత వర్షాల విషయంలో తెరిపి ఇచ్చినప్పటికీ అక్టోబరు, నవంబరు నెలలో తుపానులు పొంచి ఉన్నాయి. సముద్ర తీర ప్రాంతానికి అమరావతి దగ్గరగా ఉండటంతో ఈదురుగాలులతో పాటు భారీ వర్షాలు పడితే పనులకు ఆటంకం ఏర్పడే అవకాశాలున్నాయంటున్నారు. మే నెలలో డిజైన్లు ఖరారయి పనిలో దిగి పునాదులు తవ్వేసరికి జులై వచ్చేస్తుంది. ఇక వర్షాలతో పనులు ముందుకు సాగే అవకాశం లేదు. పోలవరం పనులే పదేళ్ల నుంచి వివిధ ఆటంకాలతో పూర్తి కాకపోవడాన్ని చూసినట్లు ఇంజినీర్లు చెబుతున్నారు. వేసవిలో కూడా అకాల వర్షాలు ముంచెత్తుతున్నాయి. మరో వైపు కృష్ణానదికి వరద ముప్పు ఎప్పుడూ పొంచి ఉంటుంది. వరద వస్తే మాత్రం అమరావతి ప్రాంతంలో నీరు చేరుతుంది. ఇది కూడా పనులకు ఆటంకంగా మారతాయి. వీటికి తోడు పండగలు, పబ్బాలు ఇలా అన్ని కలుపుకుంటూ పోతే మూడేళ్ల సమయం ఇంత పెద్ద సమయంలో పనులు పూర్తి చేయడం సాధ్యం కాకపోవచ్చన్నది ఇంజినీరింగ్ నిపుణుల అంచనా. ఏదైనా ఒక భవనం అయితే పూర్తి చేయవచ్చు కానీ.. యుద్ధ ప్రాతిపదికపై అన్ని హంగులతో బరిలోకి దిగినా ప్రకృతి ఏ మేరకు రాజధాని నిర్మాణానికి సహకరిస్తుందన్నది ఇప్పుడు అందరిలోనూ టెన్షన్ రేపుతుంది. అయితే చంద్రబాబు ఆదేశాల మేరకు టెండర్లు దక్కించుకున్న సంస్థలు వీలయినంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్న లక్ష్యంతో బరిలోకి దిగుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్థులు

భద్రాద్రి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెగడ పంచాయతీలోని రాజీవ్ నగర్ కాలనీలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. గోమ్ముగూడెం పంచాయతీ ఇసుక ర్యాంపు కి రోడ్ ని నిర్మించడం కోసం నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది రేసింగ్ కాంట్రాక్టర్లు రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ భూమి లో జె సి బి మిషన్స్ ధ్వారా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ తోలకాలకి అడ్డుకట్ట వేసి తగు చర్యలు తీసుకోవాల్సిన సంబధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడమ్ వలన ప్రభుత్వ భూమి,గుట్టలు అక్రమార్కులు కొల్లగొట్టడటమే గాక తవ్విన గ్రావెల్ గ్రామల నుంచి టిప్పర్ల ధ్వారా రవాణా చేస్తుండటం వల్లన పచ్చని పల్లెలలోని రోడ్లు గుంతలమయం ఔతున్నయని గ్రామస్థులు వాపోతున్నారు.. ఇక ఈ తథంగం అంతా స్థానిక రెవెన్యూ అధికారుల అండదండలతో జరగడం వల్లన రేజింగ్ కాంట్రాక్టర్ రెచ్చిపోతున్నారు అని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అంతెకాకుండ వేసవిలో ప్రజలు నీటి కోసం అల్లాడుతుంటే ఇసుకసురులు మాత్రం భగీరథ పైప్ లైన్లను తవ్వకాలకు అడ్డు వస్తున్నాయని పైపులైన్లను సైతం బద్దలు కొట్టారు.. దీంతో గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నామని ఆరోపిస్తున్నారు.

# జగన్ అష్ఠదిగ్భంధనం



విజయవాడ, మే 5, వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు కష్టాలు మొదలవుతాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావస్తుండటంతో ఇక జగన్ ను అన్ని రకాలుగా అష్ఠదిగ్భంధనం చేసే పనిలో ఉన్నారు. ఎటూ కదలకుండా కేసులు జగన్ ను చుట్టుముట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. టీడీపీ కార్యకర్తలు ఎప్పటి నుంచో జగన్ అరెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. తమ అధినేత చంద్రబాబును నాడు స్కిల్ డెవెలెప్ మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ చేసి యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచిన ఘటనను నేటికీ మరిచిపోలేకపోతున్నారు. చిన్నా చితాకా నాయకులను అరెస్ట్ చేసినప్పటికీ, వివిధ కేసులను నమోదు చేసినప్పటికీ వారు శాంతించడం లేదు. అసలు పెద్ద చేపను పట్టుకోవాలంటూ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు ఫైర్ అవుతున్నారు. దీంతో ఒక్కొక్క కేసు కూడా జగన్ మెడకు చుట్టుకునే అవకాశాలున్నాయి. మద్యం స్కామ్ కేసులో కీలక నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు జగన్ పై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన రాజ్ కసిరెడ్డి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు కస్టడీలో ఆయన చెప్పిన విషయాలతో జగన్ పై కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఆషామాషీగా కాకుండా పక్కా ఆధారాలతో కేసులు నమోదు చేయాలని పై నుంచి ఆదేశాలు ఉండటంతో అన్నీ ఆధారాలను తీసుకున్న తర్వాత కేసు నమోదు చేసే అవకాశముందిమరొకవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక దందాపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇసుకతో పాటు పక్కా ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలను కూడా బయటకు తీస్తున్నారు. ఇక విశాఖపట్నంలో పలు చోట్ల భూకబ్జాలకు పాల్పడిన విషయాలపై కూడా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయి. వీటన్నింటికీ సూత్రధారి జగన్ అని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. జగన్ ను అరెస్ట్ చేయాలంటే ఒక్క కేసుతో సరిపెట్టడం కంటే వరస కేసులు నమోదు చేస్తూ జైలులో నుంచి బయటకు రానివ్వకుండా చేయాలన్న ఆలోచనలో ఉండి అన్ని కేసులను కూలంకషంగా శోధించి అందుకు సంబంధించిన ఆధారాలను పకడ్బందీగా సేకరిస్తున్న పోలీసులు త్వరలోనే కేసు నమోదు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలిసింది. అందుకే ఇన్ ఛార్జుల సమావేశంలో... రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకూ వేచి ఉన్న పోలీసులు ఇప్పుడు కేసుల విషయంలో మరింత వేగం పెంచారు. లిక్కర్ స్కామ్ తో పాటు శాండ్ స్కామ్, బియ్యం అక్రమ రవాణా, భూ కబ్జాలు ఇలా అన్ని వైపుల నుంచి కార్నర్ చేసేలా నరుక్కుంటూ వస్తున్నారు. జగన్ కు కూడా ఈ సంకేతాలు అందడంతోనే ఇటీవల జరిగిన జిల్లా ఇన్ ఛార్జి సమావేశాల్లో ఫ్రీ హ్యాండ్ ఇచ్చారంటున్నారు. వారి ముందు క్యాలెండర్ కూడా పెట్టారంటున్నారు. బూత్ లెవెల్ లో నియామకాలు చేపట్టేందుకు కూడా డెడ్ లైన్ పెట్టారని, తాను బయట ఉండే అవకాశంలేదని తెలుసుకుని జగన్ ఈ రకమైన డెసిషన్ తీసుకున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## మహానాడులో అన్ని స్పెషల్సే...

### 7న భూమి పూజ

కడప, మే 5,ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడుపై తెలుగుదేశం పార్టీ దృష్టి సారించింది. ఈ నెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడును కడప జిల్లా కేంద్రంలో నిర్వహించాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో.. పార్టీ ఎమ్మెల్సీలు బీద రవిచంద్రా, దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు కడపకు వెళ్లి.. పలు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు.కడప సమీపంలోని సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలోని భూములను పార్టీ అధిష్ఠానం అనుమతితో.. మహానాడు కోసం ఎంపిక చేశారు.మహానాడు ప్రాంగణం, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్‌కు స్థలాలను ఎంపిక చేశారు. ఈ స్థలం కడపను తిరుపతి, చిత్తూరు, అనంతపురం, హైదరాబాద్ మార్గాలతో కలిపేదిగా ఉందని నేతలు చెబుతున్నారు.స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి ద్వారా భూముల యాజమానుల నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకున్నారు.శాటిలైట్ మ్యాప్ ద్వారా మహానాడుకు అవసరమైన స్థలాల వివరాలను.. నేతలకు కమలాపురం ఎమ్మెల్యే వివరించారు. మరింత స్థలం అవసరమైనా రైతుల అనుమతి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.మహానాడు 2025కు సంబంధించి ఈ నెల 7న పనులకు భూమిపూజ నిర్వహించి, వేగంగా పూర్తి చేయాలని నేతలు నిర్ణయించారు.పార్టీలో సంస్కరణలు తీసుకురావడానికి, యువతకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఈ మహానాడు వేదికగా మారే అవకాశం ఉంది. పార్టీలో యువ నాయకులకు పెద్ద పదవులు ఇవ్వడం, పార్టీ నిర్మాణంలో మార్పులు వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.ఈ వేడుక సందర్భంగా నారా లోకేష్‌కు పార్టీలో మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. కొత్త తరం నాయకత్వానికి పెద్దపీట వేయాలనే యోచనలో తెలుగుదేశం పార్టీ ఉంది.పార్టీ శ్రేణులను ఏకం చేసి.. వారిలో నూతనోత్సాహాన్ని నింపడానికి ఈ మహానాడు దోహదపడుతుందని టీడీపీ నేతలు చెబుతున్నారు.తెలుగుదేశం పార్టీ మహానాడులో వంటలు ఎప్పుడూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ వేడుకకు హాజరయ్యే వేలాది మంది కార్యకర్తలకు రుచికరమైన, సాంప్రదాయ వంటకాలను వడ్డిస్తారు. ప్రతి సంవత్సరం, మహానాడులో వంటల ప్రత్యేకతలు మారుతూ ఉంటాయి.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సాంప్రదాయ వంటకాలకు మహానాడులో ప్రాధాన్యత ఇస్తారు. పులిహోర, దద్దోజనం, పొంగలి, సాంబారు, రసం, కూరలు, పప్పు, పెరుగు, మజ్జిగ వంటి వంటకాలు తప్పనిసరిగా ఉంటాయి.

## సూపర్ సిక్స్ అమలు ఎప్పుడు




నెల్లూరు, మే 5, జనసేనలో చేరికలు నిలిచిపో?యాయి. గత కొద్ది రోజుల నుంచి కార్పేటర్లు మినహాయించి అదీ అవసరమైన విశాఖ వంటి ప్రాంతాలల మాత్రమే చేరికలు జరిగాయి. అంతే తప్ప ఒక స్థాయి నేతలు ఎవరూ జనసేనలో చేరకపోవడానికి కారణాలేంటన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పటయిన తొలినాళ్లలో జనసేనలో భారీ స్థాయిలో చేరికలు కొనసాగాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయ భాను, కిలారు రోశయ్య తదితరులు పార్టీలో చేరారు. దీంతో ఇంకా అనేక మంది క్యూ లో ఉన్నారన్న ప్రచారం సాగింది. అయితే కొందరు నేతలు టీడీపీ వైపు వెళ్లిపోయారు. కాపు సామాజికవర్గమయినా ఆళ్ల నాని టీడీపీలో చేరిపోయారు. అయితే చేరిన వారంతా పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వారికి ప్రాధాన్యత కూడా దక్కడం లేదన్న అభిప్రాయం బలంగా ఏర్పడింది. జనసేనలో చేరితే అక్కడ పవన్ కల్యాణ్ వద్దకు వెళ్లాలంటే ముందు చాలా మంది నేతలను దాటుకుని వెళ్లాల్సి ఉంటుందని, కండువా కప్పే సమయంలో తప్ప మరోసారి ఆయనను కలిసే అవకాశముండదని అర్ధమయింది. వైసీపీలో జగన్ తరహాలోనే ఇక్కడ కూడా ఉండటంతో రెండింటికీ పెద్ద తేడా ఏముందన్న ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. తోట త్రిమూర్తులు వంటి వారు కూడా జనసేనలోకి వస్తారని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి పెద్దయెత్తున నేతలు వచ్చి చేరిపోతారన్న ప్రచారం చివరకు ప్రచారానికే పరిమితమయింది ఆసక్తి చూపని పవన్... కానీ చేరికలకు పవన్ కల్యాణ్ పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదని తెలిసింది. నేతలు ఎక్కువయ్యే కొద్దీ అనవసర టెన్షన్ తప్ప మరొకటి ఉండదని భావించి పవన్ కల్యాణ్ చేరికలకు సుముఖంగా లేరంటున్నారు. ప్రస్తుతం సాఫీగా సాగుతున్న పార్టీలో కొత్త వారిని చేర్చుకుని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఆయన ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. విశాఖ నేత అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరేందుకే వైసీపీకి రాజీనామా చేసినప్పటికీ పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఆయన టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇలా అనేక మంది నేతలు ప్రయత్నించినప్పటికీ పవన్ కల్యాణ్ రెడ్ సిగ్నల్ వేయడంతోనే వారు ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్నారని కూడా అంటున్నారు. రొకవైపు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరిందని, కేవలం అమరావతి మీదనే ఫోకస్ పెట్టడం, రాజధాని నిర్మాణానికే నిధులు కేటాయించడం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, అందుకే జనసేన, టీడీపీలో చేరడం కంటే వైసీపీలో కొనసాగడమే మంచిదన్న ఆలోచనలో కూడా కొందరు ఉన్నారు. నేతలు అన్ని లెక్కలు వేసుకున్న తర్వాత ఇతర పార్టీలో చేరడం కంటే ఉన్న పార్టీలోనే ఉండి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చన్న భావనలో ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద జనసేనలో చేరికలు లేవని అంటున్నారు. మరి ఏది నిజమనేది చూడాలి

## సగం ధరకే పసిడి దాణా

ఏలూరు, మే 5, పాడి రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు 50 శాతం రాయితీతో పోషకాలతో కూడిన పశువుల దాణా అందించనుంది.కుటుంబానికి గరిష్టంగా రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు గాను 450 కేజీల దాణాను పంపిణీ చేయనుంది. రూ.1100 విలువైన 50 కేజీల దాణా బస్తాను రూ.555కే అందించనుంది. పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.పశువుల పెంపకందారులకు పోషకాలతో దాణా అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. కిలో రూ.22.11కు కొనుగోలు చేసి రైతు సేవా కేంద్రాలు, పశు వైద్యశాలల ద్వారా రూ.11.10కే పంపిణీ చేయనుంది. 20 శాతం ప్రొటీన్ కలిగిన పశువుల దాణాను పాడిరైతులకు అందించనుంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడిరైతులను ఈ లబ్ధి పొందేందుకు అర్హులుగా నిర్ణయించింది.ఒక్క కుటుంబానికి రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు విడతల వారీగా 450 కిలోల దాణాను 50 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 21 లక్షల మంది పాడిరైతులకు లబ్ధి చేకూరేలా రూ.69 కోట్ల వ్యయంతో 31,067 టన్నుల దాణా పంపిణీకి ఏపీ పశు సంవర్ధక శాఖ చర్యలు చేపట్టింది.50 కిలోల పశువుల దాణా బస్తాను రూ.1,100కు కొనుగోలు చేసి రూ.555లకే పాడి రైతులకు అందజేస్తారు. రైతులకు 50 శాతం రాయితీతో దాణా పంపిణీ చేయడం వల్ల ఆర్థికంగా అదనపు భారం పడుతున్నప్పటికీ...రైతులు వేసవిలో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టారు.పశువుల విక్రయాలు తగ్గించేందుకు, పాడి ఉత్పత్తులు పెంచేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. అర్హులైన పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులు కోరారు.ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంపై అప్డేట్ ఇచ్చింది. మే నెలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20 వేలు అందించనుంది. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజనతో కలిపి దీనిని అమలు చేస్తారు.రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా మూడు విడతల్లో రూ.20 వేలు అందించనున్నారు. ఇందులో పీఎం కిసాన్ ద్వారా కేంద్రం రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14000 కలిపి మొత్తం రూ.20 వేలు అందించనున్నారు. ఈ ఆర్థిక సాయాన్ని మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు.




# కార్బైడ్ తో పండిన మామిడిపండును గుర్తించటం ఎలా? తెలుసుకోండి!



వేసవికాలం వచ్చిందంటే ప్రతి ఒక్కరి మామిడి పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే మామిడి పండ్లను తినేవాళ్లు ఆ మామిడి పండ్లు సహజసిద్ధంగా పండినవా లేక కృత్రిమ రసాయన కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లా అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. కార్బైట్ తో పండించిన మామిడి పండ్లు ఏమాత్రం ఆరోగ్యానికి మంచిది కాదు. రసాయనాలతో పండించిన మామిడి పండ్లు మన ఆరోగ్యం పైన ప్రభావాన్ని చూపిస్తాయి. కార్బైడ్ తో పండిన మామిడి పండ్లు డేంజర్ క్యాన్సర్ కారకాలుగా కూడా మారే ప్రమాదం ఉంటుంది. కనుక కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లను తినకూడదు. ఇక బయట మామిడి పండ్లు కొనేవాళ్లు ఆ మామిడి పండ్లు కార్బైడ్ తో పండించినవా లేక సహజంగా పండినవా అనేది తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటే మామిడిపండు ఏవిధంగా పండిందో అర్థం చేసుకోవచ్చు. కార్బైడ్ మామిడికి, సహజంగా పండిన మామిడికి తేడా ఇదే కార్బైడ్ తో పండించిన మామిడిపండ్లు, పండు మొత్తం ఒకే రంగులో, అక్కడక్కడ ఆకుపచ్చని, నల్లని మచ్చలతో ఉంటుంది. అదే సహజసిద్ధంగా పండిన పండు కాస్త ఎరుపు, పసుపు రంగు కలిసిన మిక్స్ కలర్లో కనిపిస్తుంది. సహజంగా పండిన మామిడిపండ్లను నొక్కితే చాలా సాఫ్ట్ గా, పండిన వాసనతో కమ్మగా అనిపిస్తుంది. అదే కార్బైడ్ తో పండిన మామిడిపండు అంత సాఫ్ట్ గా ఉండదు. వాసన కూడా పండు వాసన రాదు. కార్బైడ్ తో పండిన పండును ఇలా గుర్తించొచ్చు కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లను నీళ్లలో వేస్తే అవి నీటిలో తేలుతాయి. అదే సహజసిద్ధంగా పండిన పండ్లు అయితే నీళ్లలో మునుగుతాయి. సహజమైన మామిడి పండు కుండే మృదుత్వం, కార్బైడ్ తో పండించిన పండుకు అస్సలు ఉండదు. కార్బైడ్ తో పండించిన మామిడిపండు లోపల పండదు. లోపల తెల్లగానే కనిపిస్తూ పులుపుదనం వస్తుంది. కానీ నాచురల్ గా పండిన మామిడిపండు లోపల ఎర్రగా కనిపిస్తుంది. సహజంగా పండిన పండు ఇలా ఉంటుంది నేచురల్ పండు తినడానికి కూడా తియ్యగా ఉంటుంది. పులుపుదనం అసలే ఉండదు. సహజంగా పండిన మామిడి పండులో రసం ఎక్కువగా వస్తుంది. తినడానికి చాలా స్వీట్ గా ఉంటుంది. కార్బైడ్ తో పండిన మామిడి పండ్లు పెద్దగా రసం రాదు. అలాగే అంత స్వీట్ గా కూడా ఉండదు. పండు రంగును, పండు స్వభావాన్ని చూసే కార్బైడ్ తో పండిందా? లేక న్యాచురల్ గా పండిందా అనేది తెలుసుకోవచ్చు. కనుక మామిడి పండ్లు తినేవారు ఈ విషయాలను గుర్తు పెట్టుకొని నాచురల్ పండ్లని ఎంపిక చేసుకొని తినండి.

# మహిళల్లో ఫ్యాటీ లివర్ సమస్య... ఈ లక్షణాలుంటే అలెర్ట్!

మనిషి శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన అవయవం. కాలేయం మన జీవక్రియను వేగవంతం చేయడంతో పాటు రక్తాన్ని శుద్ధిచేసి మనం ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేస్తుంది. మన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా కాలేయమే కీలకం. అటువంటి కాలేయం ప్రస్తుతం ప్రమాదంలో పడుతుంది. మన సొసైటీలో కాలేయ సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. మహిళల్లో ఫ్యాటీ లివర్ సమస్య ముఖ్యంగా మహిళల్లో ఫ్యాటీ లివర్ కేసులు పెరుగుతున్నాయి. ఫ్యాటీ లివర్ తోపాటు లివర్ సిర్రోసిస్, లివర్ ఇన్ఫెక్షన్, లివర్ ఫెయిల్యూర్ వంటి అనేక సమస్యలు కూడా ప్రస్తుతం మహిళలను ఇబ్బంది పెడుతున్నాయి. అయితే ఈ ఫ్యాటీ లివర్ సమస్య వచ్చినప్పుడు కచ్చితంగా కొన్ని లక్షణాలు కనబడతాయి. ఆ లక్షణాలు కనబడితే మహిళలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. తక్షణం వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. బాగా అలసిపోతున్నారా? మరి ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి కనిపించే లక్షణాలు ఏమిటో తెలుసుకుందాం. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారు చిన్న చిన్న పనులకే అలసిపోతారు. చిన్న పని చేసినా అలసిపోయినట్టుగా భావిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించాలి. ఇది ఫ్యాటీ లివర్ సమస్యకు సంకేతం కావచ్చు. ఈ లక్షణాలు ఉంటే ఫ్యాటీ లివర్ ఉన్నట్టే ఎవరైతే ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడతారో సరిగ్గా భోజనం చేయరు. కడుపులో వికారం వంటి సమస్యలతో ఇబ్బంది పడతారు. కొన్ని కొన్ని సార్లు వాంతులు అవడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. విపరీతంగా కాళ్ల వాపులు వస్తాయి. శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోవడం వల్ల శరీర అవయవాలలో నీరు చేరి కాళ్లు , పాదాలు వాపుకు గురవుతాయి. ఈ లక్షణాలు కూడా ఫ్యాటీ లివర్ తోనే వస్తాయి. 5 శరీరంలో ఈ మార్పులు ఫ్యాటీ లివర్ సంకేతాలు ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారి మూత్రం రంగు మారుతుంది. తరచుగా మూత్రం పసుపు రంగులో కనిపిస్తే కచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే కడుపుకు దిగువ భాగంలో భరించలేని విధంగా నొప్పి ఉంటుంది. ఎవరైతే ఈ నొప్పితో బాధపడతారో వారు వైద్యుడిని సంప్రదించాలి. తగిన పరీక్షలు చేయించుకోవాలి. ఇక చర్మసమస్యలు, కాళ్లు, చేతుల సమస్యలు, నొప్పులు ఉంటే కూడా ఫ్యాటీ లివర్ సమస్య అయ్యే అవకాశం లేకపోలేదు. పచ్చకామెర్లు, ఈ సమస్యలు ఫ్యాటీ లివర్ తోనే కళ్ళు, చర్మం పచ్చ రంగులోకి మారడం, పచ్చకామెర్లు లక్షణాలు కనిపించడం కూడా ఫ్యాటీ లివర్ సంకేతాలు. అంతేకాదు చేతి గోళ్ళు, కాళ్ళ గోళ్ళు రంగు మారడం, గోళ్ళ మీద తెలుపు, పసుపు రంగులో మచ్చలు రావడం, ఒళ్ళు నొప్పులు, నడిచేటప్పుడు అసౌకర్యం కలగడం ఫ్యాటీ లివర్ సమస్యతోనే వచ్చి ఉండవచ్చు. కనుక పైన పేర్కొన్న లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి లివర్ ఆరోగ్యాన్ని కచ్చితంగా చెక్ చేయించుకోవాలి.




# జుట్టు రాలిపోకుండా ఆరోగ్యంగా ఒత్తుగా పెరగాలంటే ఇలా చేయాల్సిందే!



జుట్టు రాలే సమస్య ఇప్పుడు ప్రస్తుతం ప్రతి ఒక్కరిని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య. ఒక మనిషి అందాన్ని ఇనుమడింపజేసేది జుట్టు. జుట్టు లేకపోతే ఎంత అందంగా ఉన్న మనిషి అయినా అంద విహీనంగా కనిపిస్తారు. అంతేకాదు జుట్టు ఆరోగ్యం సదరు మనిషి ఆరోగ్యాన్ని కూడా స్పష్టంగా అర్థమయ్యేలా చెబుతుంది. ఇప్పుడు వేసవి కాలంలో చాలామంది జుట్టు రాలిపోతుందని తెగ బాధపడ^తు న్నారు. ఈ నీళ్ళతో జుట్టు బలోపే తం అటువంటివారు జుట్టు రాలకుండా దృఢంగా ఆరోగ్యంగా పెరగడం కోసం కొన్ని చిట్కాలను పాటిస్తే మంచిది. ఆ చిట్కాల విష యానికి వస్తే బియ్యం కడిగిన నీళ్లు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. బియ్యం కడిగిన నీళ్లలో జుట్టు కోసం కావలసిన ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తలకు అప్లై చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. దీంతో జుట్టు రాలే సమస్య తగ్గుతుంది ఉల్లిపాయ రసాన్ని తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలే సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. ఉల్లిపాయ రసం జుట్టుకుదురులను బలోపేతం చేస్తుంది. దీనిలో జుట్టుకి కావలసిన పోషకాలు మెండుగా ఉండడం వల్ల ఇది కొత్త జుట్టు వచ్చేలాగా కూడా చేస్తుంది. ఇది అప్లై చేస్తే ,మంచి ఫలితం జుట్టు రాలుతున్న సమస్యను ఎదుర్కొంటున్న వాళ్ళు కలబంద గుజ్జును జుట్టుకు అప్లై చేయడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కలబంద గుజ్జును జుట్టుకు అప్లై చేసుకుంటే జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టడంతో పాటు, జుట్టును బలంగా ఆరోగ్యంగా పెరిగేలా చేయవచ్చు. జుట్టు రాలటం తగ్గాలంటే ఇలా చెయ్యాలి మెంతులు కూడా జుట్టు రాలే సమస్యకు ఒక మంచి పరిష్కారంగా చెప్పవచ్చు. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున దానిని మిక్సీలో వేసి పేస్ట్ లా చేసి ఈ పేస్ట్ ను తలకు అప్లై చేసుకుని గంట తర్వాత తలస్నానం చేస్తే మంచిది. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. కుదుళ్లకు బలం పెరుగుతుంది. కీలకమైన వీటిని మర్చిపోయి ఉంటారు ఇది వాడి చూడండి.. జుట్టు ఆరోగ్యం జుట్టు రాలే సమస్య తగ్గాలని, జుట్టు ఆరోగ్యంగా పెరగాలని కోరుకునేవారు బెండకాయలను మెత్తగా దంచి, కొన్ని ఫ్లాక్స్ సీడ్స్, కొన్ని బియ్యం వేసి, అందులో కొద్దిగా నీరు వేసి ఉడకబెట్టి చిక్కగా అయిన ఆ రసాన్ని ఓ గిన్నెలోకి తీసుకొని అందులో కొబ్బరి నూనె కానీ ఆల్మండ్ నూనె కానీ కలిపి తలకు అప్లై చేసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గి, జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. ఈ చిట్కాలు ఎవరైతే పాటిస్తారో వారికి జుట్టు రాలే సమస్య నుంచి కొంతమేర ఉపశమనం తప్పక లభిస్తుంది.

# ఒత్తిడితో మధుమేహం ముప్పు.. రెండింటి మధ్య సంబంధం ఏమిటి?

మన ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి దయాబెటిస్ (మధుమేహం) రెండు చాలా సాధారణ సమస్యలు. ఇవి రెండూ వేర్వేరు ఆరోగ్య పరిస్థితులు అయినప్పటికీ, వీటి మధ్య ఒక బలమైన అనుబంధం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే, ఒత్తిడి నిజంగా దయాబెటిస్‌ను పెంచుతుందా? వీటి మధ్య నిజంగా అనుబంధం ఉందా? ఈ వ్యాసంలో మనం ఒత్తిడికి, దయాబెటిస్‌కు మధ్య ఉన్న సంబంధాన్ని వివరిద్దాం.. ఒత్తిడి అంటే ఏమిటి? ఒత్తిడి అనేది మన శరీరం ఏదైనా సవాలును, ప్రమాదాన్ని లేదా మార్పును ఎదుర్కొన్నప్పుడు దాని ప్రతిస్పందన. ఇది శారీరకంగా, మానసికంగా ప్రభావితం చేస్తుంది. స్వల్పకాలిక ఒత్తిడి కొన్నిసార్లు సహాయకరంగా ఉంటుంది (ఉదాహరణకు, ఒక పరీక్షకు లేదా ప్రెజెంటేషన్‌కు సిద్ధం కావడానికి). కానీ దీర్ఘకాలిక ఒత్తిడి (అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది, వాటిలో దయాబెటిస్ ఒకటి. దయాబెటిస్ అంటే ఏమిటి? దయాబెటిస్ అనేది శరీరంలోని రక్తంలో చక్కెర (గ్లూకోజ్) స్థాయిలు అసాధారణంగా పెరిగే ఒక దీర్ఘకాలిక వ్యాధి. మన శరీరం ఇన్సులిన్ అనే హార్మోన్‌ను సరిగా ఉత్పత్తి చేయలేకపోవడం లేదా దాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోలేకపోవడం వల్ల ఇది జరుగుతుంది. గ్లూకోజ్ అనేది మన శరీరానికి శక్తిని అందించే ముఖ్యమైన వనరు. రక్తంలో అధిక గ్లూకోజ్ స్థాయిలు కాలక్రమేణా గుండె, మూత్రపిండాలు, కళ్ళు మరియు నరాల వంటి అవయవాలకు హాని కలిగిస్తాయి. టైప్ 2 దయాబెటిస్ అనేది జీవనశైలి, ఆహారం మరియు జన్యుపరమైన కారణాలతో దగ్గరి సంబంధం కలిగి ఉంటుంది. ఒత్తిడికి, దయాబెటిస్‌కు మధ్య ప్రత్యక్ష సంబంధం: ఒత్తిడి శరీరంలోని హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేయడం ద్వారా దయాబెటిస్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మన శరీరం కార్టిసోల్, అడ్రినాలిన్ (ఎపినెఫ్రిన్) వంటి 'స్ట్రెస్ హార్మోన్లను' విడుదల చేస్తుంది. ఈ హార్మోన్లు శరీరాన్ని 'పోరాటం లేదా పలాయనం' మోడ్‌కు సిద్ధం చేస్తాయి. స్ట్రెస్ హార్మోన్లు, ముఖ్యంగా కార్టిసోల్, కాలేయాన్ని ఎక్కువ గ్లూకోజ్‌ను రక్తంలోకి విడుదల చేయడానికి ప్రేరేపిస్తాయి. ఇది శరీరం తక్షణ శక్తిని ఉపయోగించుకోవడానికి సహాయపడుతుంది.' ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది: కార్టిసోల్ మరియు ఇతర స్ట్రెస్ హార్మోన్లు కండరాలు మరియు కణాలు ఇన్సులిన్‌కు తక్కువగా ప్రతిస్పందించేలా చేస్తాయి. అంటే, రక్తంలో గ్లూకోజ్‌ను కణాలలోకి పంపడానికి ఎక్కువ ఇన్సులిన్ అవసరం అవుతుంది. దయాబెటిస్ లేనివారిలో, శరీరం అదనపు గ్లూకోజ్‌ను నియంత్రించడానికి ఎక్కువ




ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. కానీ, దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల ఈ ప్రతిస్పందన కొనసాగితే, ప్యాంక్రియాస్ (క్లోమగ్రంథి) అలసిపోయి, తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోవచ్చు లేదా కణాలు ఇన్సులిన్‌కు పూర్తిగా నిరోధకతను పెంచుకోవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి దారితీస్తుంది మరియు టైప్ 2 దయాబెటిస్‌కు కారణమవుతుంది. ఇప్పటికే దయాబెటిస్ ఉన్నవారికి, ఒత్తిడి వల్ల విడుదలయ్యే స్ట్రెస్ హార్మోన్లు వారి రక్తంలో చక్కెర స్థాయిలను అకస్మాత్తుగా పెంచుతాయి, ఇది దయాబెటిస్‌ను నియంత్రించడం చాలా కష్టతరం చేస్తుంది. ఒత్తిడికి, దయాబెటిస్‌కు మధ్య పరోక్ష సంబంధం: ఒత్తిడి మన జీవనశైలి అలవాట్లను మార్చడం ద్వారా దయాబెటిస్‌ను పరోక్షంగా కూడా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు, చాలా మంది అనారోగ్యకరమైన అలవాట్లకు బానిసలవుతారు. ముఖ్యంగా అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం. అధిక చక్కెర లేదా కొవ్వు పదార్థాలు తినడం. శరీరానికి వ్యాయామం లేకపోవడం. ఒత్తిడి లేదా అలసట కారణంగా శారీరక శ్రమను తగ్గించడం. సరిగా నిద్రపోకపోవడం . ఒత్తిడి నిద్రలేమికి దారితీస్తుంది, ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని తగ్గిస్తుంది. ధూమపానం ,మద్యపానం అలవాట్లు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఈ అలవాట్లకు బానిసలవుతుంతారు. దయాబెటిస్ ఉన్నవారు ఒత్తిడిలో ఉన్నప్పుడు మందులు తీసుకోవడం లేదా రక్తంలో చక్కెరను పరీక్షించుకోవడం నిర్లక్ష్యం చేయవచ్చు. ఈ అలవాట్లన్నీ బరువు పెరగడానికి, ఇన్సులిన్ నిరోధకత పెరగడానికి, చివరికి టైప్ 2 దయాబెటిస్‌కు దారితీయడానికి కారణమవుతాయి. ఒత్తిడి దయాబెటిస్‌కు ఒక కారణం కావచ్చు, లేదా ఇప్పటికే ఉన్న దయాబెటిస్‌ను మరింత తీవ్రతరం చేయవచ్చు. దీర్ఘకాలిక ఒత్తిడి శరీరంలో హార్మోన్ల అసమతుల్యతను సృష్టించి, ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. అంతేకాకుండా, ఒత్తిడి అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లకు దారితీసి, దయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది లేదా దయాబెటిస్ నియంత్రణను కష్టతరం చేస్తుంది. అందువల్ల, దయాబెటిస్‌ను నివారించడానికి లేదా నిర్వహించడానికి ఒత్తిడిని సరిగ్గా నిర్వహించడం చాలా ముఖ్యం. యోగా, ధ్యానం, వ్యాయామం, సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, అవసరమైతే మానసిక నిపుణుల సహాయం తీసుకోవడం వంటివి ఒత్తిడిని తగ్గించుకోవడానికి సహాయపడతాయి. ఆరోగ్యకరమైన జీవితం కోసం ఒత్తిడి నిర్వహణను మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ముఖ్యం..



# సినిమా



## తండ్రి 400 అయితే తనయుడు 40!



మాలీవుడ్ స్టార్ మమ్ముట్టి నటుడిగా ఇప్పటికే 400 సినిమాలు పూర్తి చేసారు. ఐదు దశాబ్దాల కెరీర్ లో మమ్ముట్టి ట్రాక్ రికార్డు ఇది. నటుడిగా మూడు షిప్టులు పనిచేయడంతోనే ఇది సాధ్యమైంది. 1971లో మమ్ముట్టి కెరీర్ మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ నిరంతరం పనిచేస్తూనే ఉన్నారు. మమ్ముట్టి వయసు ఏడు పదులు దాటినా ఇప్పటికీ అంతే యాక్టివ్ గా సినిమాలు చేస్తున్నారు. మలయాళంతో పాటు తమిళం, తెలుగు భాషల్లో సైతం సినిమాలు చేసిన లెజెండ్. ఆయనకు పోటీగా కంప్లీట్ స్టార్ మోహన్ లాల్ కూడా 400 సినిమాలకు అతి చేరువలో ఉన్నారు. అయితే మమ్ముట్టి తనయు డు దుల్కర్ సల్మాన్ కూడా అప్పుడే 40 సినిమాలు పూర్తి చేసాడు. 13 ఏళ్ల కెరీర్ లోనే 40 సినిమాలు పూర్తి చేసాడు. 2012లో 'సెకెండ్ షో' చిత్రంతో లాంచ్ అయ్యాడు. అటుపై ఎక్కడా ఇంత వరకూ గ్యాప్ తీసుకోకుండా పనిచేసాడు. తెలుగులో 'సీతారామం' సినిమాతో లాంచ్ అయ్యాడు. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ లో అతడి రేంజ్ మారిపోయింది. మలయాళ నటుడైనా తెలుగు నటుడిగా ఇక్కడ ఆడియన్స్ ఆయన్ని ఆరాధించడం మొదలు పెట్టారు. 'లక్కీ భాస్కర్' తో మరింత రీచ్ అయ్యాడు. ఈ రెండు విజయాలు దుల్కర్ ని తెలుగు నటుడిని చేసేసాయి. ప్రస్తుతం సొంత భాషలో కంటే తెలుగులోనే సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాడు. 'ఆకాశంలో ఒక తార' అంటూ ఓ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇక దుల్కర్ 40వ సినిమా ఏది అంటే 'ఐయామ్ గేమ్'. ఈ చిత్రంలో హీరోగా నటిస్తూ తానే స్వయంగా నిర్మిస్తున్నాడు. నహాస్ ఇదాయత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే తిరువనంతపురంలో ప్రారంభమైన చిత్రం దుల్కర్ కెరీర్ లోనే తొలి భారీ బడ్జెట్ చిత్రంగా తెరకెక్కుతుంది. ఇది భారీ యాక్షన్ థ్రిల్లర్ అని సమాచారం.

## నా టార్గెట్ అదే



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణరంగంలోకి అడుగుపెట్టి నిర్మించిన మొదటి సినిమా శుభం. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో మ్యూజిక్ అందిస్తున్నాడు. శుభం సినిమా మే 9న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ ఆదివారం వైజాగ్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించి తమ సినిమా గురించి పలు విషయాలను షేర్ చేసుకున్నారు.వైజాగ్ వచ్చిన ప్రతీసారీ సినిమా బ్లాక్ బస్టర్ అవుతోంది. వైజాగ్ లో ఫ్యాన్స్ ను చూసి నిజమైన ప్రేమేంటో అర్థమైందన్న సమంత, డైరెక్టర్ ప్రవీణ్ ఎనర్జీ చూసి అంతా మర్చిపోయానని, నిర్మాతగా ఓ కొత్త ఆలోచనతో తాను శుభం అనే సినిమాను స్టార్ట్ చేశానని, కొత్త కథల్ని చేసి అందరినీ అలరించాలనే ఉద్దేశంతోనే నిర్మాతగా మారానని, అదే తన టార్గెట్ అని సమంత చెప్పింది. తెలుగులో ఇంతవరకు ఇలాంటి హారర్, కామెడీ జానర్ లో సినిమాలు రాలేదని, సమంత లాంటి వాళ్లు లేకపోతే శుభం ఇక్కడి వరకు వచ్చి ఉండేది కాదని, ఎప్పుడైనా రైటర్స్ వల్లే సినిమా నిలబడుతుందని, ఈ సినిమాకు వసంత్ మంచి కంటెంట్ ఇచ్చారని, ఈ సినిమాను ఫస్ట్ షో చూసిన వాళ్లు ఎంతో లక్కీ అని, రిలీజయ్యాక సినిమా గురించి ప్రతీ ఒక్కరూ చాలా గొప్పగా మాట్లాడుకుంటారని, శుభం బ్లాక్ బస్టర్ గా నిలుస్తుందని డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల అన్నారు. డైరెక్టర్ ప్రవీణ్‌ది చిన్న పిల్లల మనస్తత్వం అని, అతనికి సినిమాపై ఎంతో ప్యాషన్ ఉందని, సీరియల్స్ ని అందరూ తక్కువ చేసి మాట్లాడుతుంటారు. దాన్నే శుభంలో హార్రర్ గా మలిచామని, ఈ సినిమాను కుటుంబ సమేతంగా చూడొచ్చని, మే 9న రిలీజ్ కానున్న శుభం మంచి హిట్ అవుతుందని రైటర్ వసంత్ అన్నారు. వైజాగ్ లో షూటింగ్ చేసి వెళ్లాక చాలా బాధగా ఉంటుందని, వైజాగ్ ను వదిలి వెళ్లాలనిపించదని, వైజాగ్ లో షూట్ చేసిన సినిమాలన్నీ హిట్ అవుతుంటాయని, తాను చదివిన కాలేజ్ లో సమంతకు స్పెషల్ క్రేజ్ ఉండేదని, ఆమెంతో కష్టపడుతుంటారని, ఆమె ఎంతో నమ్మకంతో శుభంను నిర్మించారని, ఈ సినిమా ప్రతీ ఒక్కరినీ ఆక్టటుకుంటుందని యాక్టర్ చరణ్ అన్నాడు. ంశ్రీబనీ ఖీవజీట – సమంత వైజాగ్ సెంటిమెంట్... హిట్ ఖాయం సమంత ఎంతో ధైర్యం చేసిన శుభం సినిమాను నిర్మించి, ఎంతో మంది కొత్తవారిని ఇండస్ట్రీకి పరిచయం చేసి మాతగా మారారని, ఈ సినిమాలో కూడా ఆమె మాతాజీ పాత్రలోనే కనిపిస్తారని, ఈ సినిమా వల్ల ఎంతో మంది మంచి స్నేహితులు దొరికారని, 9వ తేదీన రానున్న శుభం అందరూ చూడదగిన సినిమా అని శ్రీనివాస్ గవిరెడ్డి అన్నారు. శుభం సినిమాతో తమకెంతో మంచి అవకాశం దొరికిందని, డైరెక్టర్, నిర్మాత తమనెంతో బాగా చూసుకున్నారని, టీమ్ మొత్తం ఫ్రెండ్స్ లా అయ్యామని, శుభం కథ చాలా బావుంటుందని, ఇంత మంచి ప్రాజెక్టులో భాగమైనందుకు ఆనందంగా ఉందని, మే 9న రిలీజ్ కానున్న సినిమా అందరినీ అలరిస్తుందని శ్రావణి లక్ష్మి, శ్రియా కొంతం, షాలిని తెలిపారు.

## ఫస్ట్ డే ఈ సినిమా చూసేవాళ్ళు లక్కీ

స్టార్ హీరోయిన్ సమంత.. ఓవైపు నటిగా.. మరో వైపు నిర్మాతగా రాణిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె మా ఇంటి బంగారం, రక్త్ బ్రహ్మాండ్ ప్రాజెక్టుల్లో యాక్ట్ చేస్తున్నారు. అదే సమయంలో తాను నిర్మించిన శుభం మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. టాలీవుడ్ లక్కీ డేట్ మే9న ఆ సినిమా రిలీజ్ కానుంది. ఫేమస్ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ స్ట్రీమింగ్ అవుతున్న సినిమా బండి మూవీతో మంచి గుర్తింపు సంపాదించుకున్న ప్రవీణ్ కండ్రేగుల శుభం సినిమాకు దర్శకత్వం వహించారు. సినిమాలో కొత్త వాళ్లే నటించారు. సామ్ తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తూ నటించారు కూడా. అయితే ఇప్పుడు డైరెక్టర్ స్పీచ్ కోసం సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. మేకర్స్ రీసెంట్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించగా, అప్పుడు ప్రవీణ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటి వరకు తెలుగులో శుభం లాంటి మూవీ రాలేదని ఆయన తెలిపారు. మూవీ చూసి అంతా కచ్చితంగా కన్నీళ్లు పెట్టుకుంటారని అన్నారు. ఇలాంటి హారర్ కామెడీని తెలుగు ప్రేక్షకులు ఫస్ట్ టైమ్ విట్నెస్ చేస్తారని తెలిపారు. అదే సమయంలో శుభం మూవీని మార్నింగ్ షోలో చూసేవాళ్లు లక్కీ అని తెలిపారు. లేకుంటే టాక్ స్ప్రెడ్ అయ్యి వీకెండ్ లో అందరూ ఏంటి ఈ సినిమా అంటూ మాట్లాడుకుంటారని చెప్పారు. అంతే కాదు.. వైజాగ్ పై ప్రమాణం చేస్తున్నానని వ్యాఖ్యానించారు. దీంతో ఈవెంట్ కు వచ్చిన వారితోపాటు అంతా షాక్ అయ్యారు. అయితే సినిమా కోసం ప్రమోషన్స్ లో మేకర్స్ గొప్పగా మాట్లాడడం కామనే. కానీ మూవీ సూపర్ హిట్ అయితే ఆయా కామెంట్స్ కు విలువ ఉంటుంది. లేకపోతే లేనిపోని విమర్శలు వస్తాయి. మరీ ఓవర్ కాన్ఫిడెన్స్ పనికి రాదని అంతా కామెంట్స్ పెడతారు. కేవలం వైరల్ అవ్వాలనే టార్గెట్ తో అలా మాట్లాడారని అంటారు. ఇప్పుడు ప్రవీణ్ కామెంట్స్ విషయమేంటో తేలాలంటే సినిమా రిలీజ్ అయ్యే వరకు ఆగాలి. మరో నాలుగు రోజుల్లో సినిమా థియేటర్లలో సందడి చేయనుంది. అదే రోజు శ్రీవిష్ణు సింగిల్ మూవీ రిలీజ్ కానుంది. అయితే మూవీపై సమంత కూడా నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తున్నారు. హిట్ అవుతుందని ఆశిస్తున్నారు. మరేం జరుగుతుందో.. శుభం మూవీ ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో వేచి చూడాలి.





## ఏడిపించిన ముమైత్... 15 రోజులు కోమా

తెలుగు ప్రేక్షకులకు ముమైత్ ఖాన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఈతరం ప్రేక్షకులు ముమైత్‌ను టీవీలో చూస్తూ ఉంటే, పదేళ్ల క్రితం వరకు ఆమె సినిమాల్లో ఏ రేంజ్‌లో సందడి చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టాలీవుడ్‌లో పెద్ద హీరోల సినిమాల్లో ప్రత్యేక పాటల్లో నటించి మెప్పించిన ముమైత్ ఖాన్ కొన్ని హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాల్లోనూ నటించడం ద్వారా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకుంది. అప్పట్లో సోషల్ మీడియా కాస్త తక్కువ కావడంతో సినిమా ఆఫర్లు తగ్గిన వెంటనే ఈ అమ్మడిని జనాలు మెల్లగా మరచిపోతూ వస్తున్నారు. సినిమాల్లో మాత్రమే మొన్నటి వరకు కనిపిస్తూ వచ్చిన ముమైత్ ఇప్పుడ టీవీల్లో ప్రముఖంగా కనిపిస్తోంది. కొన్ని సంవత్సరాల క్రితం తెలుగు బిగ్‌బాస్ లో పాల్గొన్న ముమైత్ ఖాన్ కొన్నాళ్ల పాటు సినిమా ఇండస్ట్రీతో పాటు, బుల్లి తెరకు దూరంగా ఉంది. ఆమె కొన్ని వివాదాల కారణంగా వార్తల్లో నిలిచింది. కాని ఒకానొక సమయంలో పూర్తిగా సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. ఆ సమయంలో ముమైత్ ఆరోగ్యం సరిగా లేదని తెలుస్తోంది. అనారోగ్య సమస్యల కారణంగా పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయిన ముమైత్ ఖాన్ ఇప్పుడు బుల్లి తెర ద్వారా రీ ఎంట్రీ కి సిద్ధం అయింది. ముమైత్ ఖాన్ ప్రస్తుతం ఒక డాన్స్ షో కి జడ్జ్‌గా వ్యవహరిస్తోంది. ఆ సమయంలో తన కెరీర్‌కి సంబంధించిన విషయాలను, తన ఇతర విషయాలను గురించి ప్రముఖంగా మాట్లాడుతూ వచ్చింది. తాజా ఎపిసోడ్‌లో ముమైత్ ఖాన్ మాట్లాడుతూ తన ఆరోగ్యం పై షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. ఇంట్లో ఒక సందర్భంలో డాన్స్ చేస్తున్న సమయంలో కాలు స్లిప్ అయ్యి పడి పోవడంతో మొదడులోని నరాలు కట్ అయ్యాయి. ఆ సమయంలో బతకడమే కష్టం అన్నారట. 15 రోజుల పాటు కోమాలో ఉన్నాను. ఆ సమయంలో ఏం జరిగింది అనేది తెలియదు. పదిహేను రోజుల తర్వాత కోమా నుంచి బయటకు వచ్చానని చెబుతూ ఉంటారు. సర్జరీ చేసిన తర్వాత కొంత మెమోరీ కూడా లాస్ అయింది. చాలా విషయాలను గుర్తు పెట్టుకోవడానికి ఇబ్బందిగా ఉంటుంది. కొన్ని విషయాలను గుర్తు తెచ్చుకోవడంకు చాలా కష్టపడుతూ ఉంటాను అంది. హిట్ ఖాయం ముమైత్ ఇప్పటికీ తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటుందట. తన తలలో ఇప్పటికీ 9 వైర్లు ఉన్నాయని ముమైత్ చెప్పింది. చాలా యాక్టివ్‌గా కనిపిస్తూ, నవ్వుతూ నవ్వించే ముమైత్ వెనుక ఇంత కథ ఉందా అని చాలా మంది షాక్ అవుతూ ఉన్నారు. షో లో చాలా మంది ముమైత్ ఆ విషయాలు చెబుతూ ఉంటే కన్నీళు పెట్టుకున్నారు. ఆమె ఏడవడం తో పాటు, అందరినీ ఏడిపించింది. ఆపరేషన్ తర్వాత చాలా మారినట్లుగా ఆమె చెప్పుకొచ్చింది. తన అందం కూడా చాలా తగ్గిందని, ఫిజికల్‌గా మెంటల్‌గా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ముమైత్ ఆవేదన వ్యక్తం చేసింది. సినిమా ఇండస్ట్రీలో ముమైత్ రీ ఎంట్రీకి ప్రయత్నాలు చేస్తున్నా అది సాధ్యం అయ్యేలా లేదు. ప్రస్తుతానికి బుల్లితెరపై సందడి చేస్తూ ఉంది.



## తమిళంలో హిట్.. తెలుగులో ఫట్.. మరీ అంత తేడానా!

కోలీవుడ్ కు చెందిన అనేక మంది హీరోల సినిమాలు.. తెలుగులో కూడా ఎప్పటికప్పుడు రిలీజ్ అవుతుంటాయి. అదే సమయంలో అక్కడి హీరోల్లో చాలా మందికి టాలీవుడ్ లో స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. వారి సినిమాలు వస్తున్నాయంటే చాలు.. ఎంతో వెయిట్ చేస్తుంటారు. థియేటర్లలో ఫస్ట్ డే చూడాలని సిద్ధమవుతుంటారు. అయితే కొంతకాలంగా కోలీవుడ్ సినిమాలు తేలిపోతున్నాయని చెప్పాలి. ముఖ్యంగా తెలుగు సినీ ప్రియులను మెప్పించలేకపోతున్నాయి. ఒకప్పుడు దేశంలోనే టాప్ ఇండస్ట్రీగా పేరుగాంచిన తమిళ చిత్రసీమ నుంచి వస్తున్న సినిమాలు అలరించలేకపోతున్నాయి. కానీ కోలీవుడ్ లో ఆయా చిత్రాలు సూపర్ హిట్స్ గా నిలుస్తున్నాయి. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు కూడా రాబడుతున్నాయి. రొటీన్ మాస్ మసాలా మూవీస్ అయినా అక్కడ అదరగొడుతున్నాయి. రీసెంట్ గా రెండు సినిమాల విషయంలో అదే జరిగింది. గత నెలలో కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్.. గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఆ సినిమా తెలుగులో సాధారణ చిత్రంగా నిలిచింది. అదే తమిళంలో మంచి వసూళ్లను రాబట్టింది. పలు రికార్డులు కూడా క్రియేట్ చేసింది! ఇప్పుడు సూర్య రెట్రో మూవీ కూడా అదే కోవలోకి వెళ్తోంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాపై తెలుగు ప్రేక్షకులు భారీ హోప్స్ పెట్టుకున్నారు. మూవీ అలరిస్తుందని అనుకున్నారు. కానీ తెలుగు ఆడియన్స్ కు నచ్చలేదు. రెండో రోజే పేలవ వసూళ్లు వచ్చాయి. ఆ సినిమా టాలీవుడ్ లో ఫ్లాపే. అదే కోలీవుడ్ లో రెట్రో మూవీని అంతా కొనియాడుతున్నారు. థియేటర్స్ కు తరలివెళుతున్నారు. మంచి వసూళ్లు వచ్చేలా చేస్తున్నారు. వీకెండ్ ఫిగర్స్ ను చూస్తుంటే మూవీ హిట్ అయినట్లు ఉంది. అలా అది చూసి అంతా షాకవుతున్నారు.

## ఉత్సాహంగా వేసవి విజ్ఞాన తరగతులు



కాకినాడ(విజయ సారథి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంధాలయశాఖ ఆదేశముల తో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయం నగర పంచాయతీ ఏలేశ్వరం లో సోమవారం 8వ రోజు వేసవి విజ్ఞాన తరగతులకు ఉదయం 8.00నుండి.9.00 గం. వరకు కథలు చదువుట కథలు వ్రాయుట 9.15నుండి 10.గంవరకుపద్యాలు చదివి భావాలు చెప్పుట 10.15 నుండి 11.గం వరకు చిత్రలేఖనం వంటి కార్యక్రమాలను విశ్రాంతి ఉపాధ్యాయులు మామిడిరాముతరగతులు నిర్వహించారు. అనంతరం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు మరియు హిందీ తరగతులు ప్రైవేటు ఉపాధ్యాయులు శిడగం సత్యనారాయణ నిర్వహించారు. ఈ వేసవి విజ్ఞాన తరగతులను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో 35 మంది విద్యార్థిని విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచివారితోనే స్నేహం మంచిది !

### (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,మే5: మంచి వ్యక్తులతో స్నేహం... ఎప్పుడూ సత్యమే పలికేలా చేస్తుంది. బుద్ధి మాంద్యాన్ని తొలగిస్తుంది. జ్ఞానాన్ని పెంచుతుంది. సమాజంలో గౌరవాన్ని కలిగిస్తుంది. కల్మషాలను పోగొడుతుంది. మనసును నిర్మలంగా ఉంచుతుంది. పేరు ప్రతిష్టలు పెరిగేలా చేస్తుంది. మనోవికాసాన్ని కలిగిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే... సజ్జనులైన వారి సాంగత్యం సకలార్థ సాధనం అని పెద్దలు చెబుతారు. అలా ప్రతి ఒక్కరిని ప్రేమించగలగాలి. ప్రేమ అంటే ఇరువురు స్త్రీ పురుషుల మధ్య ఉండేదేనా, ఉద్భవించేదేనా? కాదు. ప్రేమకు పరిమితి లేదు. హద్దుల్లేవు. గోడలు, పై కప్పు, తలుపులు, తాళాలు... ఏమీ లేవు. స్వేచ్ఛగా, ఎప్పటికీ రెక్కలు తెగని పక్షిలా దిగంతాలకు, అనంతాలకు ఎగిరిపోయే ఒక అమృత కెరటం. అయితే అది అపురూపమైనదే గానీ ఎవరికీ అందుబాటులోకి రానిది మాత్రం కాదు. దాన్ని అందరూ అనుభవించవచ్చు. అనుభూతించవచ్చు. అదే దాని ప్రత్యేకత. నిజానికి ఈ లోకం ఇంత సజావుగా నడుస్తోందంటే దానికి కారణం, మూలం... ప్రేమే. ప్రేమ... భగవంతుడి ప్రతిరూపమే. ఆయన కల్యాణ గుణమేఇంత అద్భుతమైన ప్రేమను నిత్యజీవితంలో అనుభవిస్తున్న లోకం ఎంతో ఆనందంలో ఓలలాడాలి కదా... మరి ఈ దుఃఖం ఏమిటి, ఈ విషాదం ఏమిటి? మనుషుల్లోని స్వార్థం, మూర్ఖత్వం, దురాశ... ఈ దుర్గుణాలవల్ల వంచనకు గురవుతున్నామన్న సత్యం అమాయకులమైన మనకర్థం కాదు. అర్థమయ్యేసరికి మన జీవితమే ముగిసిపోతుంది.

## యాక్సిస్ ఎనర్జీతో ప్రజలపై భారం

### తిరస్కరించిన ఒప్పందాన్ని ఎలా పునరుద్ధరిస్తారు

### సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి విమర్శలు

విజయవాడ,మే5: యాక్సిస్ ఎనర్జీ వెంచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కూటమి సర్కారు ఇప్పుడు యూనిట్ ఏకంగా రూ.4.60 చొప్పున కొనుగోలుకు సిద్ధం కావడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం రూ. 2.49 పైసలకే యూనిట్ ను కొనుగోలు చేస్తేనే విషం కక్కిన కూటమి పెద్దలు.. ఇప్పుడు ఏకండా రూ. 4.60 పైసలకు ఎలా ఒప్పందం చేసుకుంటారని ప్రశ్న వినిపిస్తోంది. ఈ ఒప్పందాన్ని ఏపీ ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తోంది. దీనిపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. '2018లో తిరస్కరించిన ఒప్పందాన్ని తిరిగి తీసుకుని రావడం దారుణం. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్లు- భారం మోపి, యాక్సిస్ కంపెనీకి కట్టబెట్టడానికి టిడిపి కూటమి ప్రభుత్వం చేయించిన ఈ ఒప్పందం ఎంత మాత్రమూ అనుమతించం. రాష్ట్ర ప్రజలపై పాతికేళ్ళపాటు రూ.15 వేల కోట్లు భారం వేసే ఈ ఒప్పందాన్ని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (ఏపిఈఆర్‌సి) ఆమోదముద్ర వేయడం అన్యాయం. దేశంలోని అనేక రాష్ట్రాల్లో యూనిట్ రూ.2 లు, 2.50లకి ఒప్పందాలు జరుగుతున్నాయి. గతంలో అదానీ సంస్థతో సెకీ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్ రూ.2.49లు ఒప్పందం చేసుకోగా అది అధిక రేటు- అని తెలుగుదేశంతో సహా అన్నిపక్షాలు విమర్శించాయి. నేడు దానికంటే రూ.2.10లు అధికంగా చేసే ఒప్పందాలు చేసుకోవడం దారుణం. దీన్ని వెంటనే రద్దు చేసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. యాక్సిస్' తో విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ మండిపడింది. సంపద సృష్టిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఇప్పుడు దోచుకోవడమే పనిగా పెట్టు-కున్నారని వైఎస్సార్సీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. 'కూటమి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం.

## కాకాణి మైనింగ్ దోపిడీ అందరికీ తెలుసు

### అక్రమాలు చేయకుంటే ఎందుకు పరారయ్యారు

### ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర విమర్శలు

నెల్లూరు,మే5: వైసీపీ హయాంలో జరిగిన మైనింగ్ దోపిడీలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాత్ర గురించి అందరికీ తెలుసు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర విమర్శించారు. అక్రమాలు చేయనప్పుడు ఎందుకు పరారయ్యారని, బయటకు వచ్చి తాను నిజాయితీ పరుడునని చెప్పుకోవచ్చు కదా? అని అన్నారు. కేసులకు భయపడే కాకాణి పరారయ్యారని ఎద్దేవా చేశారు. అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కూడా త్వరలో అరెస్ట్ కాబోతున్నాడని ఎమ్మెల్సీ బీదా తెలిపారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ ఇప్పటి వరకూ ఎక్కడ ఉన్నారో తెలియదు. ఇప్పుడు బయటకు వచ్చి మాజీ మంత్రి కాకాణి పైన కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని మాట్లాడుతున్నారు. వైసీపీ హయాంలో జరిగిన మైనింగ్ దోపిడీ అందులో కాకాణి పాత్ర గురించి అందరికీ తెలుసు.

# రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలి..!!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### రెండు రోజుల దక్షిణ మండల వ్యవసాయ పరిశోధన & విస్తరణ సలహా మండలి సమీక్షా సమావేశం

కడప(విజయ సారథి):వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వ్యవసాయ శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులకు సూచించారు. సోమవారం ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఆవరణలో ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తిరుపతి ఆధ్వర్యంలో రెండు రోజుల దక్షిణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తో పాటు ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం గుంటూరు లామ్ పరిశోధన సంచాలకులు డా. పి.వి. సత్యనారాయణ, విస్తరణ సంచాలకులు డా. జి. శివనారాయణ, తిరుపతి ఆర్.ఏ.ఆర్.ఎస్. (సౌత్ జోన్) పరిశోధన సహాయ సంచాలకులు డా. వి.సుమతి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల తలసరి ఆదాయాన్ని పెంపొందించడంతో పాటు, వారి జీవన ఆర్థిక స్థితిని మెరుగు పరచడం కోసం ప్రతి వ్యవసాయ శాస్త్రవేత్త, అధికారి, రైతు సశ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.గత 20 ఏళ్లుగా శాస్త్రీయబద్ధంగా సిద్ధాంత పరంగా సూచించిన సూచనలే రైతులు అనుసరించేవారన్నారు. కానీ ప్రస్తుతం రైతులే క్షేత్రస్థాయిలో శాస్తవేత్తలుగా ఎదుగుతున్నారంటే గర్వించదగ్గ విషయం అన్నారు. కావున వ్యవసాయ శాస్త్రవేత్తలుగా రైతులకు కావాల్సిన నిజమైన శాస్త్రీయ పద్ధతులను అందజేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులకు ఎదురయ్యే నిజమైన సమస్యను గుర్తించినపుడే రైతులకు సంపూర్తి స్థాయిలో సహకారం అందించిన వారు అవుతారన్నారు. పరిశోధన ప్రాణాళికలో పారదర్శకత, నిజాయితీ లేకపోతే కొన్ని రకాల సంప్రదాయ, వారసత్వ పంటలుగా పేరొందిన పంట రకాలను మన ప్రాంత రైతులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వాతావరణ మార్పులకు, మన ప్రాంత భూమి స్వరూపానికి అనుగుణంగా పంటల పరిశోధన జరగాలన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్ కల్చర్ వ్యవసాయ రంగాన్నే పూర్తి స్థాయిలో మార్చి వేసిందన్నారు. సాగునీటి వ్యవస్థలో కూడా విస్తృతమైన, ఉపయోగకరమైన, అనుకులపైన పద్ధతులను అనుసరించేలా కొత్త పద్ధతులను వెతకాలన్నారు. పరిశోధన అనేది కేవలం తాత్కాలిక లాభాల కోసం జరగకూడదని సాగుబడికి, దిగిబడికి, మార్కెటింగ్ కు అనువైన లాభదాయకమైన, మెకనైజేషన్ తోకూడిన నాణ్యమైన పద్ధతులను సూపొందించాలన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలను రైతులకు ప్రజలకు సీజన్ల వారీగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. శాస్త్రీయ పద్ధతులను ప్రజలకు చేరవేయడంలో అందుబాటులో ఉన్న అన్ని రకాల కమ్యూనికేషన్ సాధనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందన్నారు గ్రామాల వారీగా.. వ్యవసాయ పరిశోధకులు రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిశోధన సంచాలకులు డా. పి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో వ్యవసాయ పంటల సాగు ప్రాణాళికను సమర్థవంతంగా రూపొందించి రైతులకు లాభదాయకమైన పంటలను ఎంపిక చేయాలని శాస్త్రవేత్తలు, రైతు శాస్త్ర వేత్తలను కోరాను. విస్తరణ సంచాలకులు డా. జి. శివనారాయణ మాట్లాడుతూ.. సాగుకు ఆమోదయోగ్యమైన భూములు దక్షిణ మండల వ్యవసాయ ప్రాంత పరిధిలో 30% మాత్రమే ఉన్నాయని ఆ శాతాన్ని మూడింతలు పెంపొందించేందుకు రైతులను ప్రోత్సహిస్తూ లాభదాయకమైన పంటల వంగడాలను



సాగులోకి తీసుకు వచ్చేనెదుకు వ్యవసాయ అనుబంధ శాఖల శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులు కృషి చేయాలన్నారు. రాస్ పరిశోధన సహాయ సంచాలకులు డా. వి. సుమతి మాట్లాడుతూ దక్షిణ మండలము, జిల్లాల విభజన తరువాత తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వై.యస్.ఆర్ కడప, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు మొదలైన ఐదు జిల్లాలుగా ఏర్పాటు కావడం జరిగిందన్నారు. దక్షిణ మండలంలో ఖరీఫ్ కాలంలో 3,14,715 హెక్టార్ల సాధారణ విస్తీర్ణంకు గాను 2,28,688 హెక్టార్లలో (73 శాతం) వివిధ వ్యవసాయ పంటలు సాగుబడి చేయగా రబీలో 4,99,984 హెక్టార్లకు గాను 3,82,470 హెక్టార్లలో (76 శాతం) వివిధ పంటలు సాగు చేయడమైనదన్నారు. అంతేకాక దక్షిణ మండల ప్రాంతీయ పరిశోధనా కేంద్రం పరిధిలో గత ఏడాదిలో వ్యవసాయ సాగుబడిలో సాధించిన పరిశోధన, విస్తరణ ప్రగతిపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. అనంతరం దక్షిణ మండల వ్యవసాయ పరిశోధనా కేంద్రం పరిధిలో శాస్త్రవేత్తలు ప్రచురించిన పలు రకాల ప్రచురణ పుస్తకాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాస్త్రవేత్తలు, సంచాలకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ, మైనర్ ఇరిగేషన్ అధికారులు, దక్షిణ మండల జిల్లాల వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎస్ అధికారి పిఎస్సార్ అరెస్ట్ పెద్ద తప్పిదం

### అధికారులను ఇలా కేసుల్లో ఇరికించడం సరికాదు

### జగన్ తప్పుచేస్తేజగన్‌నేజైలులో పెట్టాలి

### ముంబై నటి జెత్వానీ కేసు అక్కడే తేల్చాలి

### మీడియాతో మాజీ ఎంపి ఉండవల్ల అరుణ్ కుమార్

రాజమండ్రి,మే5: సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుపై సీనియర్ రాజకీయ నేత, రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులు అరెస్టు చాలా పెద్ద తప్పు అని అభిప్రాయపడ్డారు.. రాజమండ్రిలో ఉండవల్లి అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విజయవాడ జైలుకు వెళ్లి పీఎస్ఆర్ ను కలిసి వచ్చానని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పీఎస్ఆర్ పై కక్ష సాధిస్తోందని ఆరోపించారు. ముంబై నటి తనను రేప్ చేశారని ఫిర్యాదు ఇచ్చిందని , ముంబైలో ఆ కేసు పరిష్కారం కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో విచారణ ఎలా ప్రారంభిస్తారు? అని ప్రశ్నించారు. పీఎస్ఆర్ అరెస్ట్ పోలీస్ శాఖపై చాలా ప్రభావం చూపుతుందని వ్యాఖ్యానించారు. తాను మరి కొంతకాలం జైల్లో ఉండడానికి సిద్ధంగా ఉన్నానని పీఎస్ఆర్ నాతో చెప్పారని అన్నారు. ఈ కేసు కు సంబంధించి ముంబైలో పూర్తి సమాచారాన్ని సేకరించి త్వరలో మరోసారి మీడియా ముందుకు వస్తానని ఉండవల్లి అరుణ్ కుమార్ వెల్లడించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే కక్ష సాధింపు చర్యలు వద్దని గతంలోనే చెప్పానని ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. జగన్ తప్పు చేస్తే జగన్‌ని జైలులో పెట్టాలని చెప్పారు. పోలీసులను జైల్లో పెట్టవద్దని అన్నారు. చాలా మంది ఐపీఎస్, ఐఏఎస్‌లు తనకు స్నేహితులుగా ఉన్నారని తెలిపారు. అందులో పీఎస్ఆర్ ఆంజనేయులు ఒకరని.. ఆంజనేయులు జైలుకి వెళ్లినప్పుడు చూడటానికి వెళ్లానని అన్నారు. డీజీ స్థాయి అధికారిని జైల్లో పెట్టడం ఇదే తొలిసారని ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు. పునర్విభజన చెల్లదని సుప్రీంకోర్టులో పిటీషన్ వేశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు. పిటీషన్‌లో మార్పు చేసి ఏపీ పునర్విభజన తప్పు అని నిర్ధారించాలని మళ్లీ సుప్రీంకోర్టులో పిటీషన్ వేశానని తెలిపారు. 2014 ఫిబ్రవరి 18వ తేదీన పార్లమెంట్‌లో బిల్లు పాస్ కాకుండానే ఏపీ విభజన చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక సీనియర్ న్యాయవాదిని ఏర్పాటు-చేసి సుప్రీంకోర్టులో కేసు పాలో అప్ చేయాలని కోరారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కేసుకు ఒక ఆశాజ్యోతి అని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. పునర్విభజనలో ఏపీకి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి నేటికి 11 ఏళ్లు పూర్తయిందని వెల్లడించారు. పవన్ కల్యాణ్‌కు ఇప్పటికే ఈ విషయంపై లేఖ రాశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ అఫిడవిట్ ఫైల్ చేయలేదన్నారు. 2023లో రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేసింది.. 43 సార్లు పార్టీ ఇన్ పర్సన్ గా కోర్టుకు హాజరయ్యాను.. ఆంధ్ర నుంచి ఈ విషయం ఎవరూ మాట్లాడరు అని ఆవేదన వ్యక్తం చేశారు.. విభజన చట్టంలో ఆంధ్రా కు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఒక ఆర్డర్ ఇవ్వండని కోర్టును కోరాము...పబ్లిక్ మీటింగ్‌లో మాత్రం ఆంధ్రాకు అన్యాయం జరిగిందని మాట్లాడుతున్నారు.. కానీ ఎక్కడ మాట్లాడాలో అక్కడ ప్రజాప్రతినిధులు మాట్లాడటం లేదని దుయ్యబట్టారు.. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక సీనియర్ అడ్వకేట్ ను తీసుకువచ్చి వాదన వినిపించమని చెప్పాలని సూచించారు.. ప్రజాస్వామ్యానికి అతి ప్రధానమైన ఆర్టికల్ 100 లోకసభలో ఏపీ రిఆర్గనైజేషన్ చట్టం చేసే సమయంలో సక్రమంగా అమలు కాలేదన్నారు.. గతంలో పవన్ కల్యాణ్ ఈ కేసుకు సంబంధించి అనుకూలంగా స్పందించారని గుర్తుచేసుకున్నారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్..ఉగ్రవాదం విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అందరూ సమర్థించాలని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని




కోరారు. భారతదేశంతో యుద్ధం చేసే శక్తి పాకిస్తాన్‌కు లేదని చెప్పారు. యుద్ధం జరిగితే పాకిస్తాన్ నష్టపోతుందని అన్నారు. మతం ప్రధానమనేది భారతదేశంలో సరికాదన్నారు. ఇండియాలో 12 శాతం ముస్లింలు ఉన్నారని తెలిపారు. పాకిస్తాన్‌లో హిందువులు ఒక్క శాతం మాత్రమే ఉన్నారని చెప్పారు. ముస్లింలపై వ్యతిరేకత సృష్టించకూడదని.. కానీ పాకిస్తాన్‌ను వ్యతిరేకించాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టకూడదని చెప్పారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రపంచ దేశాలన్నీ ఖండిస్తున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

### రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి

### వైకాపా శ్రేణులకు జగన్ సూచన

అమరావతి,మే5:రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో.. రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఈ క్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై మాజీ సీఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలని స్పష్టం చేశారు..ఇక, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నేతలకు సూచించారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కల్లాల్లో పొలాల్లో రైతుల



వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది . ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడుతున్నారని తెలిపారు.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు

## వర్రా అరెస్ట్‌పై తప్పుడు అఫిడవిట్లు

### పోలీసులకు హైకోర్టు అక్షింతలు

విజయవాడ,మే5: పోలీస్ అధికారులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అరెస్ట్ సమయం, తేదీపై తప్పుడు అఫిడవిట్లు ఇచ్చారని ఫైరయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు వేసిన అఫిడవిట్లలో సమాచారం తప్పని హైకోర్టు తేల్చింది. 2024 నవంబర్ 8న అరెస్ట్ చేసి 10న చేశామని ఎలా చెప్తారని ప్రశ్నించింది. తాము తీసుకోబోయే చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలని హైకోర్టు సూచించింది. సోషల్ మీడియాలో తమకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టారని కూటమి ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో వైఎస్సార్ జిల్లాకు చెందిన వర్రా రవీంద్రారెడ్డిపై అక్రమ కేసులు బనాయించింది. పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో పుల్లప్పగారి హరి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. రవీంద్రారెడ్డితో పాటు- అతడికి ఆశ్రయం కల్పించిన కమలాపురం మండలం నల్లింగాయపల్లెకు చెందిన గుర్రంపాటి సుబ్బారెడ్డి అలియాస్ సుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల మండలం సున్నపురాళ్లపల్లెకు చెందిన గురజాల ఉదయ్‌కుమార్‌రెడ్డిలు కూడా కారులో ఉండటాన్ని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే,ఈ అక్రమ కేసులపై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు ఈ ఏడాది మార్చి నెలలో వర్రా రవీంద్రారెడ్డికి పలు కేసుల్లో బెయిల్ మంజూరు చేసింది.

## షర్మిలమ్మ కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### సిటీ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాష.




కర్నూలు(విజయ సారథి):ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో షర్మిల పర్యటనలలో భాగంగా కర్నూలు జిల్లాలో ఈనెల 11వ తేదీన సాయంత్రం మూడు గంటలకు షర్మిల కార్యకర్తల సమావేశమునకు విచ్చేయుచున్నారని కనుక ఈ సమావేశమునకు కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమమును విజయువంతం చేయువలెనని జిలాని భాష తెలియుజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ ఖాద్రీ పాష, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం మండల సమస్యలు తీర్చడానికి కలెక్టర్ తో సమావేశమైన ఎమ్మెల్యే



శ్రీకాకుళం(విజయ సారథి):శ్రీకాకుళం రూరల్ మండలం కుందువానిపేట ఇండ్లు పట్టాలు కోసం, పెద్దగనగళ్ల వాని పేట వద్ద కోతకు గురవుతున్న ప్రాంతాలను మరమ్మతులు చేయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ కలిసి వినతిపత్రం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై చర్చించేందుకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యను పరిష్కరించే మార్గాన్ని చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద గనగలవానపేట వద్ద సముద్రం అలలు తాకిడికి కోతకు గురవుతుందని దీనికి రక్షణ గోడ నిర్మించేందుకు ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దాన్ని పరిశీలించి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారని, దానికి చర్చించేందుకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో సమావేశమయ్యానని, ఆ రక్షణ గోడ నిర్మాణం చేపడితే మత్స్యకారులు గ్రామాలు సురక్షితమవుతాయని, తెలిపారు. అదేవిధంగా కుందువానిపేట ఇండ్ల పట్టాల కోసం చర్చించడం జరిగింది తెలిపారు.

## వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తగా ఉండాలి

### నంద్యాలలో రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో టోపీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల రూరల్ తహశీల్దార్ సత్య శ్రీనివాసులు ఆర్ఐ మాధవి రెడ్డి

నంద్యాల(విజయ సారథి):వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ సత్య శ్రీనివాసులు ఆర్ఐ మాధవి రెడ్డి అన్నారు.సోమవారం నంద్యాల నగరంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సత్య శ్రీనివాసులు రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి హాజరై టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు. దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు.రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణీ చేయుడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టుల మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్




అసోసియేషన్ నాయకులు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దేవందేర్ రెడ్డి, గంగధర్ రెడ్డి , పి.వెంకటేశ్వర్లు అనుముల శ్రీనివాసులు ,ఎలిజబెత్ రాణీ రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయుకులు భూపాల్,రమేష్ ,బాలకృష్ణ శివ ,చిన్నబుజ్జి , అభిమన్యు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## తిరుపతిలో స్కిల్‌వేద కొత్త బ్రాంచ్ ఘనంగా ప్రారంభం

తిరుపతి(విజయ సారథి): భారత్‌లో వేగంగా ఎదుగుతున్న ఎడ్టెక్ సంస్థలలో ఒకటైన"స్కిల్‌వేద" తన నూతన శాఖను పవిత్ర నగరం తిరుపతిలో ఈ రోజు ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవానికి పలు ప్రముఖులు హాజరై సందేశాల రూపంలో తమ ఆశీస్సులు అందించారు.ప్రారంభ కార్యక్రమానికి పొకల అశోక్ కుమార్ ,మాజీ టీటీడీ బోర్డు సభ్యులు, ముఖ్య అతిథిగా హాజరై దీపప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?తిరుపతి ఓ ఆధ్యాత్మిక క్షేత్రం మాత్రమే కాకుండా ప్రతిభావంతుల నగరం. ఇలాంటి ప్రాంతాల్లో విద్యను ప్రజలకందించే ప్రయత్నం అభినందనీయం. స్కిల్‌వేద తరహా ప్లాట్‌ఫామ్స్ యువతకు ఉత్తమ భవిష్యత్తును



అందిస్తాయి."అని అన్నారు.ప్రముఖ గాయని ఉషా ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ?సంగీతం లాగే విద్య కూడా మనల్ని మార్చే శక్తివంతమైన సాధనం. స్కిల్‌వేద నూతన విద్యా మార్గాలను అందిస్తూ, సమాజానికి ఉపయుక్తమైన మార్గాన్ని చూపుతోంది. ఇది ఎంతో సంతోషకరమైన విషయం."అని తెలిపారు.స్కిల్‌వేద సందీప్ అవుటపల్లి మాట్లాడుతూ టెక్నాలజీ ఇప్పుడు విలాసం కాదు, అవసరం. స్కిల్‌వేద ద్వారా దేశంలోని ప్రతి విద్యార్థికి అవసరమైన డిజిటల్ వనరులు, ప్రాక్టికల్ స్కిల్స్, కారీర్ గైడెన్స్ అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. తిరుపతి శాఖ ఆ దిశగా ఓ పెద్ద అడుగు."అని అన్నారు.స్కిల్‌వేద దనుష్ కుమార్ మత్రపు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితం నెమ్మదిగా మారాలి అనేది మా ఆశయం. ఈ బ్రాంచ్ ప్రాంతీయ స్థాయిలో శిక్షణ, నూతన ఆవిష్కరణలకు కేంద్రంగా నిలుస్తుంది." అని తెలిపారు.స్కిల్‌వేద డైరెక్టర్లు శ్రీ ప్రమిల్ అర్జున్ మరియు శ్రీ సందీప్ అవుటపల్లి ఈ అవకాశాన్ని పురస్కరించుకుని అతిథులకు, తిరుపతి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వారు సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని మరోసారి గుర్తుచేశారు ? అందరికీ ప్రామాణిక, నైపుణ్యాత్మక విద్యను అందించడమే.కార్యక్రమం అనంతరం శిక్షకులు, విద్యార్థులు మరియు సంఘం ప్రముఖులతో జరిగిన ఇంటరాక్షన్‌లో డిజిటల్ విద్య ప్రాధాన్యతపై చర్చలు కొనసాగాయి.స్కిల్‌వేద ? విద్యను ప్రజల ఇంటి వద్దకే తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ సంస్థ, ఇప్పుడు తిరుపతిలో తన ఆకాంక్షను మరింత విస్తరించింది.

## తిరుపతి రూరల్ మండలం పరిధిలోని గాంధీపురం పంచాయతీలోని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారు,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

- ముందుగా గాంధీపురం పంచాయతీకి విచ్చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారికి,ఎమ్మెల్యే పులివర్తి నాని గారికి ఘన స్వాగతం పలికిన అధికారులు,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.



తిరుపతి(విజయ సారథి):గాంధీపురం పంచాయతీలోని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ వద్ద పంప్ హౌస్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గారు, ఎమ్మెల్యే పులివర్తి నాని .గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య ఉన్నా గత వైసిపి పాలకులు పట్టించు కోలేదన్న స్థానికులుకూటమి ప్రభుత్వం వచ్చిన నప్పటినుండి ప్రజా సమస్యలు తీరుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన స్థానికులుఎమ్మెల్యే చొరవతో ఆరు పంచాయుతీలలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం.20 లక్షల రూపాయలతో.... 2లక్షల లీటర్ల త్రాగునీరు ట్యాంక్ ను మరమత్తులు చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే . ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తిరుపతి రూరల్ మండలం పరిధిలోని శ్రీనివాసపురం, పద్మావతిపురం, ఓటేరు, వేదాంతపురం, గాంధీపురం, అవిలాల పంచాయతీలలో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం.గడిచిన ఐదు సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం ప్రజల అవసరాలను పట్టించుకోకుండా నాయకుల ధనార్జనే ధ్యేయంగా పాలించారన్న ఎమ్మెల్యే పులివర్తి నాని.తిరుపతి రూరల్ మండలం పరిధిలోని శ్రీనివాసపురం, పద్మావతిపురం, ఓటేరు, వేదాంతపురం, గాంధీ పురం, అవిలాల పంచాయతీలలో గల పంచాయతీ నిధులను పూర్తిగా దుర్వినియోగం చేసిన గత వైసీపీ ప్రభుత్వ పాలకులు.ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లోని నీళ్లను కొళాయి తిప్పి బిందెలలో నీళ్లను పంచాయతీ మహిళలకు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రామ్మోహన్, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, డి పి ఓ సుశీలదేవి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, ఎంపీడీవో రామచంద్ర, పంచాయతీ ప్రతినిధులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడుంబాయి తండాలో నాటు సార స్థావరాలపై కోదాడ నిర్వహించిన ఎక్సైజ్ శాఖ అధికారులు

కర్నూలు(విజయ సారథి): సోమవారం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ కర్నూలు పరిధిలో ఓర్వకల్లు మండలం గుడుంబాయి తండాలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగినది.ఈ దాడులలో సుమారు 1600 లీటర్ల నాటు సారాకు తయారీకి పనికి వచ్చు బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగినది.తదుపరి 45 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగినది. ఈ దాడులలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కర్నూలు రాజశేఖర్ గౌడ్ మరియు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ వారి వారి సిబ్బందితో ఈ దాడులు నిర్వహించడమైనది తదుపరి గ్రామస్తులను ఉద్దేశించి నాటు సారా అమ్మడం కానీ తయారు చేయడం కానీ రవాణా చేయడం కానీ చట్టరీత్యా నేరము అని తెలుపుతూ ఈ దాడులలో



గుర్తించినటువంటి వ్యక్తుల జాబితాను వివరించి వీరందరినీ త్వరలో అరెస్టు చేస్తామని దానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేస్తూ ఇకమీదట నాటుసారా తయారు చేయడం అనేది పూర్తిగా మానివేయాలని లేనిచో చట్టాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తూ పీడీ యాక్ట్ ను ప్రయోగించుటకు కూడా ఎటువంటి సందేహము ఉండదని తెలియజేస్తూ నాటు సారా లేని గ్రామంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేయుచున్న కృషికి అందరూ సహకరించాలని తెలియజేయడమైనది. దర్యాప్తులో ఈ క్రింది వారు నాటు సారా తయారు చేయువారిగా తెలియడం వలన వీరందరి పై కేసు నమోదు చేయడం జరిగినది. వారి వివరములు1) మాధవత్ దన్ను నాయక్ తండ్రి రాముడు నాయక్ ఏ మోటో నాయక్ 2) నానవత్ రాజునాయక్ తండ్రి నాగ్యా నాయక్ 3)మాధవత్ మద్దిలేటి నాయక్ పొట్ల నాయక్4) నానవత్ రమేష్ నాయక్, తండ్రి రామోజీ నాయక్ పై వారి పై కేసు నమోదు చేయడమైనది వీరినిత్వరలో అరెస్టు చేయడం జరుగుతుంది పై వారు కాకుండా మరికొంత మంది కూడా వున్నారు వారిపై కూడా చర్యలు తీసుకోవడమౌతుంది.

## శృంగారాయునిపాలెం గ్రామంలో ఘనంగా శ్రీ పాదాలమ్మ తల్లి అన్నదానకార్యక్రమం


కిర్లంపూడి(విజయ సారథి): కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం శృంగారాయినిపాలెం గ్రామంలో వెలసినటువంటి శ్రీశ్రీ శ్రీ పాదాలమ్మ తల్లి పండుగ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. సందర్భంగా ముందుగా తుమ్మలపల్లి రమేష్ పాదాలమ్మవారిని దర్శించి ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఆనందాలతో ఉండాలని కోరుకున్నారు. పాదాలమ్మ తల్లి గుడి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరినే రాజేష్,మడుగుల బాబ్జి,కరణం పెద కాపు,పుర్రె శ్రీను,అల్లుమల్ల నాగు,పుర్రె గంగయ్య,గోడే బాసు,పట్టె చంటిబాబు, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, గుంట ముక్కల చిన్న,బొజ్జపు నాగేశ్వరరావు,గరగా గోవిందు,గూడుపు చక్రబాబు,గోపిశెట్టి శివ కాసా వీర వెంకట సత్యనారాయణ, కోలమూరి బుజ్జి, గంధం రమేష్, కరణం సత్తిబాబు తదితరులుపాల్గొన్నారు.



## ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన

### 11 గంటల నుంచి 1 గంట వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన
### సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి
### రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

అనంతపురం(విజయ సారథి):రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లాలో ఉంటుందని రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో ఉరవకొండ పట్టణం ఒ చిన్నముష్టూరు గ్రామం పరిధిలో మరియు వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.- ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధానంగా హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచుతూ వెడల్పు చేసే పనులను అన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకసారి పరిశీలిస్తారన్నారు. ఇప్పటిదాకా హంద్రీనీవాకు బడ్జెట్ కేటాయింపులు చేశామని, కాలువ వెడల్పు పనులు ప్రారంభమయ్యాయని, దాదాపు ఇప్పటికే 50, 60 శాతం పనులు పురోగతిలో కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి ఎప్పటిలోపు పనులు పూర్తి చేయాలి, అనుకున్న ప్రణాళిక ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అనేది పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటన కోసం సీఎం వస్తున్నారన్నారు. అనంతపురం జిల్లా పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక శ్రద్ధ ఈరోజు కళ్ళ ముందు కనిపిస్తోందన్నారు. ప్రభుత్వంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఈ జిల్లాకు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం, కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా పనులను శరవేగంగా పరుగులు పెట్టించడం, ఆ పనులు కూడా జూలై 10వ తేదీలోపు పూర్తి కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గడువు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు వస్తున్న నీటికి రెట్టింపు తీసుకొచ్చే విధంగా హంద్రీనీవా కాలవను తయారు చేస్తున్నామన్నారు. ఎక్కడ స్ట్రక్చర్ లు కట్టకుండా చిన్న చిన్న పిల్లకాలువలు తవ్వి కేవలం ఒక పంపుతో పనులు గతంలో హడావిడిగా చేస్తే 2014 - 19 మధ్యలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉమామహేశ్వరరావు ఉన్నప్పుడు మొట్టమొదటిసారి తీసుకువచ్చి ఎక్కడెక్కడ ఎంత ఖర్చు పెట్టాలి, ఏం వెడల్పు చేయాలి అనేది చూసి ఒక పంపుతో నడిచే దాన్ని ఆరు పంపులకు తీసుకెళ్లిన ఘనత కూడా మాకే దక్కుతుందన్నారు. ఇవాళ ఆరు పంపులను 12 పంపులకు తీసుకెళ్లాలని అనుకుంటున్నామని, 12 పంపులు పనిచేసే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం నాలుగైదు స్థలాలను చూసామని, రాగులపాడు, లత్తవరం, ఛాయాపురం గ్రామాలను పరిశీలిస్తున్నామని, ఎక్కడ పనులు జరుగుతుంటే అక్కడ ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంటుందని, ఏ గ్రామంవద్ద అయితే పనులు జరుగుతున్నాయో ఆ



గ్రామంలో గ్రామ సభ జరుగుతుందన్నారు. ఆ గ్రామసభలో కేవలం గ్రామస్తులు మాత్రమే పాల్గొంటారని, ఆ గ్రామంలోని మహిళలు, యువకులు, రైతులతో ప్రత్యేకంగా మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమానికి చాలా తక్కువ సమయం ఉందని, భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా హిందూ పేపర్ వారు బెంగళూరులో ఒక కాంక్లేవ్ ఏర్పాటు చేశారని, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి ఆ కాంక్లేవ్ మొదలవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఈనెల 9వ తేదీన 11 గంటల నుంచి 1 గంట వరకు కేవలం రెండు గంటలు మాత్రమే కొనసాగే పరిస్థితి ఉంటుందన్నారు. వస్తూ వస్తూ ఏరియల్ వ్యూ లోనే కాలువ పనులను సీఎం చూసుకుంటూ రావడం జరుగుతుందన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com